నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నిజామాబాద్-కామారెడ్డి

గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

రుణమాఫీపై ఆందోళన వద్దు

- నేటి నుంచి అధికారులే నేరుగా రైతులవద్దకు వస్తారు : ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేదని, నేటి నుండి అధికారులు తమ గ్రామాలకే వస్తారని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంబంధిత అధికారులను సంప్రదించాలని మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీకి ప్రభుత్వం కట్టుబడి ఉందని అది తమ ప్రభుత్వం బాధ్యత అని చెప్పారు. బుధవారం నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు సంఘాలకు, రైతు నాయకులకు విజ్ఞప్తి.. రైతు సమస్యలు పరిష్కరించడానికి మేం ఉన్నాం. ఆందోళనలు విరమించండి. తమ వద్దకు గ్రామాల నుండి వచ్చిన సమస్యలను మాకు గాని, కలెక్టర్ కి గాని తెలియజేయండి.మీరు మేము కలిసి రైతుల సమస్యలు పరిష్కరిద్దాం' అని అన్నారు.

అప్పుల బాధతో రైతు కూలీ ఆత్మహత్య



నవతెలంగాణ-రామారెడ్డి

సాగు చేద్దామంటే ఉన్న భూమిని రెవెన్యూ అధికారులు హోల్డ్‌లో పెట్టి సాగుచేయనీవ్వకుండా అడ్డుకున్నారు. కూలీనాలి చేస్తున్నా కుటుంబ పోషణ భారమై అప్పుల పాలవడంతో గల్ఫ్‌కు వెళ్లాడు. అక్కడికి వెళ్లి వచ్చినా అప్పులు తీరలే. ఇక అప్పులు తీర్చే దారి లేక తీవ్ర మనస్థాపంతో రైతు కూలీ ఆత్మహత్య చేసుకున్న ఘటన పాల్వంచ మండలం సింగరాయ పల్లిలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన తెడ్డు అనిల్ (26) కుటుంబ అవసరాలకు, భార్య హాస్పిటల్ ఖర్చులకోసం, గల్ఫ్ దేశం వెళ్లడానికి అప్పు చేయగా దాదాపు రూ 4 లక్షలు అప్పు అయింది. వ్యవసాయ భూమి రెవిన్యూ అధికారులు ఓల్డ్‌లో పెట్టడంతో, కూలి పని చేస్తూ, ఆర్థిక ఇబ్బందులు పడుతూ మనస్థాపం చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు భార్య తెడ్డు సౌభాగ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై నరేష్ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి ముగ్గురు కూతుళ్ళు ఉన్నారు.



మిషన్ భగీరథ పంప్‌హౌస్ ఎదుట బైటాయించి నినాదాలు చేస్తున్న కార్మికులు

ప్రజల దహార్తి తీర్చుతున్నా.. మా కడుపులు మాడ్చుతుండ్రు

- ఆరునెలలుగా వేతనాలు రావట్లే
- పంప్‌హౌస్ వద్ద మిషన్ భగీరథ కార్మికుల ఆందోళన

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రజల దాహార్తిని తీర్చడానికి 24 గంటల పాటు అహర్నిశలు శ్రమిస్తున్నా తమ కడుపులు మాత్రం మాడ్చు తున్నారని మిషన్ భగీరథ కార్మికులు వాపోయారు. ఆరు నెలలుగా వేతనాలు అందకపోతే తమ కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు. తమకు వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఇందల్ వాయి మండల కేంద్రంలోని మిషన్ భగీరథ పంపుహౌజ్ లో బుధవారం మోటార్లు బంద్ చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మిషన్ భగీరథ పంప్ హౌజ్ లో దాదాపు 40 మంది కార్మికులు అనుని త్యం విధులు నిర్వహిస్తారని, ప్రజలకు మిషన్ భగీరథ ద్వారా ఎప్పటికప్పుడు తాగునీటిని అందజేస్తూ ఉంటామని తెలిపారు. గత 6 నేలలుగా మిషన్ భగీరథలో ఉన్న రెండు ఏజెన్సీలు కార్మికులకు అందజేసే వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాయని వారు అవేదన వ్యక్తం చేశారు. ఐహెచ్‌పీ ఏజెన్సీ, ఎవరెస్ట్ ఏజెన్సీ ద్వారా పనులు చేపడుతున్నా.. వేతనాలు మాత్రం ఇవ్వడం లేదని, అడిగితే ఐహెచ్‌పి ఏజెన్సీకి చెందిన ఒక ఇంజనీర్ పనులు చేస్తే చేయండి లేకపోతే వెళ్లిపోవచ్చని భయాందోళనలకు గురి చేస్తున్నారని కార్మికులు ఆరోపించారు. ఈ విషయమై మిషన్ భగీరథ డిఈ అరుణ్ కుమార్‌కు వివరణ కోరగా కార్మికులు సమయను సారం పనులు చేస్తున్నారని, కానీ భయాందోళనలకు గురి చేయడం లాంటిదేమీ లేదని, తాము ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికను అందజేస్తున్నామని వేతనాలు చెల్లించేలా చూస్తామని డిఈ చెప్పుకొచ్చారు.

కొర్రీలు పెట్టకుండా రుణమాఫీ చేయాలి

- తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆర్మూర్‌లో రాస్తారోకో
- రైతులను దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- కమ్మర్‌పల్లిలో జాతీయ రహదారిపై రైతుల బైటాయింపు



ఆర్మూర్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో



కమ్మర్‌పల్లిలో రైతులను ఈడ్చుకుంటూ తరలిస్తున్న పోలీసులు

నవతెలంగాణ-ఆర్మూర్/కమ్మర్‌పల్లి

క్రరీలు పెట్టకుండా 2 లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు రుణమాఫీ చేయాలని రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. అదే విధంగా రుణమాఫీ అయిన రైతుల కు కొత్త రుణమాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో చేపట్టారు. అదే విధంగా కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో 161వ జాతీయ రహదారిపై పార్టీలకతీతంగా రైతులు రాస్తారోకో చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసిందని మండిపడ్డారు.

ఆర్మూర్‌లో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తోగటి భూమన్న మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేస్తామని ఎన్నికల ముందు వాగ్దానం చేసింది కానీ ఇంకా 30 -40 శాతం మంది రైతులు రైతు రుణమాఫీ కాక అనేక అవస్థలు పడుతున్నట్టు తెలిపారు. చిన్నచిన్న కారణాలు చూపుతూ రుణమాఫీ ఆపడం సరికాదని అన్నారు. కొర్రీలు లేకుండా రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు లక్కారం పోశెట్టి, వేల్పుల నడిపి గంగారం, తూర్పు రాజన్న, ముత్యాల గంగారెడ్డి, పెంట గంగారెడ్డి, ముత్యాల నరేందర్, యాగంటి గంగారం, తెలుగు సదానందం, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

రైతులను దగా చేసిన కాంగ్రెస్ : రైతుల రాస్తారోకో

కమ్మర్‌పల్లి : రుణమాఫీ పేరట రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుందని పలువురు రైతు నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో సగం మంది రైతులకు కూడా ఈ ప్రభుత్వం రుణమాఫీ చేయలేదని మండిపడ్డారు. ఎన్నికలకు ముందు రేవంత్ రెడ్డి రైతులందరికీ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక తూతూ మంత్రంగా రుణమాఫీ చేసి మాట తప్పారన్నారు. బుధవారం కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని హాస కొత్తూర్ చౌరస్తా వద్ద 63వ నంబర్ జాతీయ రహదారిపై పార్టీలకు అతీతంగా రైతులు బైటాయించి రాస్తారోకో చేపట్టారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి తరలివచ్చిన రుణమాఫీ కానీ బాధిత రైతులు రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా పలువురు రైతు నాయకులు మాట్లాడుతూ రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ 100 శాతం చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దపు హామీలతో రైతులను దగా చేశాడన్నారు. ఎన్నికల్లో రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాటిచ్చి గట్టెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం తమ హామీలు మరిచి రైతులను మోసం చేసిందన్నారు. దేవుళ్లపై ఒట్టు వేస్తూ మరి ఇప్పటికి మూడుసార్లు రైతులను రేవంత్ రెడ్డి మోసం చేశాడన్నారు. మండలంలోని ఇంకా వేలాది మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. రుణమాఫీ అందని రైతులు కడుపు మండి ప్రభుత్వంపై వ్యతిరేకతతో రోడ్డెక్కాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా, ఎలాంటి షరతులు లేకుండా రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేయడంతో రోడ్డు వైపుల పదుల సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. రైతులు ధర్నా చేస్తున్న విషయాన్ని తెలుసుకొని అక్కడికి వచ్చిన తహసిల్దార్ ఆంజనేయులు.. ప్రభుత్వం తప్పకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తుందని, ఆందోళన విరమించాలని ఆయన రైతులను కోరారు. రుణమాఫీ కానీ రైతులు అప్లికేషన్ ఫారం నింపి అందజేయా లన్నారు. అయినప్పటికీ ఆందోళన చేస్తున్న రైతులు వినకపోవడం తో పోలీసులు పలువురు రైతు నాయకులను బలవంతంగా పోలీస్ వాహనంలో స్టేషన్‌కు తరలించారు.



కలెక్టరేట్ ఎదుట నినాదాలు చేస్తున్న పేదలు, నాయకులు

చందూర్‌లో పట్టాలిచ్చిన పేదలకు ఇంటి స్థలాలను చూపించాలి

- కలెక్టరేట్ ఎదుట సీపీఐ(ఎం) ధర్నా

నవతెలంగాణ-కంఠేశ్వర్

చందూరులో పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలాలను చూపించాలని కోరుతూ సీసీపీ(ఎం) ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. 18 సంవత్సరాల క్రితం ఇచ్చిన ఇండ్ల పట్టాలకు ఇంతవరకు స్థలం ఉన్నప్పటికీ కేటాయించకపోవడంతో ధర్నా చేపట్టి అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ బాబు మాట్లాడుతూ.. 18 సంవత్సరాల క్రితం అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇండ్లు ఇండ్ల స్థలాలను కేటాయించటం లో భాగంగా చందూరు గ్రామ నిరుపేదలు 126 మందికి పట్టాలను మంజూరు చేసి వారికి అందచేసినట్టు తెలిపారు. గ్రామంలో ప్రభుత్వ స్థలం మర్రి పోకడ వద్ద సుమారు నాలుగు ఎకరాలు స్థలం ఉన్నప్పటికీ దాన్ని పేదలకు అప్పగించడంలో మాత్రం ఎప్పటికప్పుడు వాయిదాలు వేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారు, తప్ప ఆ భూములను కేటాయించకుండా ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వకుండా స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కుమ్మక్కై నిరుపేదలను మోసం చేస్తున్నారని విమర్శించారు. గ్రామ సమీపాన ఉన్న ప్రభుత్వ భూమిపై అధికార పార్టీ నాయకుల కన్ను పడటంతోనే పంపిణీ వాయిదా పడుతుందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని ఆ భూమిలో పట్టాలు ఉన్న పేదలకు స్థలాన్ని కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని లేనియెడల పేద ప్రజల పక్షాన భూ పోరాటాన్ని నిర్వహించి పేదలకు అప్పగిస్తామని స్పష్టంచేశారు. కార్యక్రమంలో పార్టీ వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ గ్రామ లబ్దిదారులు సాయిబాబా, గంగామణి, రబియా, అమీనా, నసీమా, భాగవ ,రజియా తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఎస్ఐల బదిలీలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పలువురు ఎస్ఐలకు రెండోసారి బదిలీ చేస్తు బుధవారం ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. 10 మంది సివిల్ ఎస్సైలు బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రస్తుత స్టేషన్	ఎస్ఐపేరు	బదిలీ అయిన స్థానం
ఆర్మూర్‌టౌన్	ఎం గంగాధర్	నిజామాబాద్ 5వ టౌన్
నిజామాబాద్ 5వ	కే వెంకట్రావు	నిజామాబాద్ 6వ టౌన్
బోధన్ రూరల్	ఎం రాజశేఖర్	మాక్లూర్ టౌన్
బోధన్ టౌన్	మహేందర్	బోధన్ రూరల్
నిజామాబాద్ వన్‌టౌన్	విక్రమ్‌భూపల్లి	మోర్తాడ్
నిజామాబాద్ సిఎస్‌బి	పి సాయన్న	రుద్రూర్
నిజామాబాద్ 4వటౌన్	పాండేరావు	నిజామాబాద్ ఒకటవ టౌన్
కమిషనరేట్ వెయిటింగ్	గోవిందు	ఆర్మూర్ టౌన్
ఆర్మూర్ టౌన్ 2వ ఎస్సై	గంగాధర్	నిజామాబాద్ వీఆర్‌కు
జగిత్యాల జిల్లా ధర్మపురి	ఇంద్రకరణ్‌రెడ్డి	ఆర్మూర్ టౌన్ 2వ ఎస్సై

అదుపు తప్పిన బస్సు

- డ్రైవర్ అప్రమత్తతో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మద్దికుంట నుండి కామారెడ్డి వెళ్తున్న ఆర్టీసీ బస్సు మండల కేంద్రంలోని గంగమ్మ వాగు వద్ద బుధవారం స్టీరింగ్ రాడ్ విరగడంతో బస్సు అదుపు తప్పింది. ఈ సమయంలో డ్రైవర్ అప్రమత్తమై రోడ్డు కింద ఆపడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 108 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాద స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించి, ప్రమాద కారణాలను తెలుసుకొని, అప్రమత్తమై ప్రమాదాన్ని నివారించిన డ్రైవర్ను కలెక్టర్ అభినందించారు.

గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

- గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటగౌడ్

నవతెలంగాణ-కామారెడ్డి



ధర్నా చేపట్టిన నాయకులు, కార్మికులు

కనీస వేతనాలు లేకుండా అరకొర వేతనాలతో జీపీ కార్మికులు పనిచేస్తున్నారని, వారికి ఆ వేతనాలు సైతం సకాలంలో చెల్లించకపోతే వారు ఎలా బతకాలని గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) గౌరవ అధ్యక్షులు ఎస్ వెంకట్‌గౌడ్ ప్రశ్నించారు. గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పంచాయతీ అధికారి (డిపిఓ)కు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మెమొరాండం అందజేశారు. అనంతరం వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో 2000 మందికి పైగా గ్రామపంచాయతీ వర్కర్స్, గ్రామపంచాయతీలలో కార్మికులుగా పనిచేస్తున్నారనీ, వారికి ఇప్పటికే కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడువలేప పరిస్థితుల్లో ఉన్నారనీ, అటువంటి గ్రామపంచాయతీ కార్మికులకు గత ఎనిమిది నెలల నుండి జీతాలు ఇవ్వడం లేదు పంచాయతీ కార్యదర్శులను అడుగుతే పైకి పంపించిన చెక్కులు అవి రాలేవు అని చెప్తున్నారనీ తెలిపారు. కొందరు పంచాయతీ కార్యదర్శిలు తమ సొంత పైసలు ఇస్తున్నారనీ, తప్ప మెజార్టీ గ్రామ పంచాయతీలో వేతనాలు రాక కార్మికుల అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కావున వెంటనే జీపీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలనర్సు, జిల్లా నాయకులు నర్సింలు, సాయిలు, బాలనర్సు, యాదగిరి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి/రామారెడ్డి



రామారెడ్డిలో అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో బుధవారం ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ చేసే విధానంపై మండల స్థాయి, మునిసిపల్ అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలని చెప్పారు. సర్వే నెంబర్లు, ప్లాట్ దరఖాస్తు సంఖ్య రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి, దేవాదాయ భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. దరఖాస్తుదారులను అనవసరంగా ఇబ్బందులకు గురి చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ సురేందర్, డిపిఓ శ్రీనివాస రావు, మున్సిపల్ కమిషనర్ సుజాత, పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

రామారెడ్డి : మండల కేంద్రంలోని కస్తూర్బా గురుకుల పాఠశాల పరిసరాలను, ఆవరణలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ వార్డెన్‌కు, సిబ్బందికి సూచించారు. మండలంలోని రామారెడ్డి పిహెచ్సిని పరిశీలించి, పలు రికార్డులను తనిఖీ చేశారు. రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మహిళా సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్కు రాఖీ కట్టారు. గ్రామ సమావేశాలకు భవనం కావాలని మహిళా సంఘాలు కోరగా, ప్రభుత్వ భవనం గ్రామంలో ఖాళీగా ఉంటే మండల స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈసన్నపల్లి ప్రకృతి వనాన్ని పరిశీలించి, ఔషధ మొక్క, పండ్ల మొక్కలు నాటి పెంచాలని సూచించారు. శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని సందర్శించుకున్నారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆలయ ఈవో ప్రభు, సిబ్బంది, కలెక్టర్ కు శాలువాతో సన్మానించి, స్వామి వారి జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు. గంగమ్మ వాగు బ్రిడ్జి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రైతు వేదికను సందర్శించి, రుణమాఫీ కానీ రైతు దరఖాస్తుదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్థానిక పాఠశాలలో మొక్కలు నాటి నీరు పోశారు.పారిశుద్ధ్య పనులు పరిశీలించారు. కలెక్టర్ వెంట డిఆర్‌డిఓ పిడి సురేందర్, డిఈఓ రాజు, మండల ప్రత్యేక అధికారి రాజేశ్వర్, అడిషనల్ పిడి వామన్ రావు, తహసిల్దార్ సువర్ణ, ఎంపీడీవో తిరుపతి రెడ్డి, ఏ పి ఓ ధర్మారెడ్డి, ఏ పీ ఎం ప్రసన్న కుమార్, జీపీ కార్యదర్శులు క్రాంతికుమార్, సత్యవతి, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ క్లినిక్‌లో ఆపరేషన్‌లు

- రాహుల్ ప్రైవేట్ ఆస్పత్రిని సీజ్ చేసిన వైద్యాధికారులు
- జ్వరంతో యువకుడు మృతిపట్ల విచారణ అనంతరం ఆస్పత్రిలో తనిఖీలు



ఆస్పత్రిని సీజ్ చేస్తున్న వైద్యాధికారులు

నవతెలంగాణ-లింగంపేట్

పేరుకు ఆర్ఎంపీ. కానీ ఓ ఎంబీబీఎస్ వైద్యుడి పేరుతో ప్రయివేటు ఆస్పత్రి ఏర్పాటు చేసి ఏకంగా ఆపరేషన్‌లు చేస్తున్న ఘటన లింగంపేట్ మండల కేంద్రంలోని రాహుల్ ఆస్పత్రిలో వైద్యాధికారులు గుర్తించారు. సదరు ఆస్పత్రిలో బుధవారం జిల్లా ఇన్చార్జి డిప్యూటీ డిఎం హెచ్ ఓ ప్రభు కుమార్‌తో పాటు వైద్యాధికారుల బందం సభ్యులు ఆసుపత్రినీ సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగంపేట మండలంలోని భాయన్ పల్లి కిషన్ నాయక్ తండాకు చెందిన బిటెక్ విద్యార్థి సభావత్ చౌహాన్ వీరేందర్ 22 మంగళవారం తెల్లవారుజామున మతి చెందారు. దీంతో జిల్లా వైద్యాధికారులు వివిధ దినపత్రికల్లో వచ్చిన వార్తల ఆధారంగా అధికారుల స్పందించారు. జిల్లా అధికారుల బందం బాయింపల్లి కిషన్ నాయక్ తాండకు చేరుకొని కుటుంబ సభ్యులతో మాట్లాడారు మతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారు తెలిపిన వివరాల ఆధారంగా మండల కేంద్రంలోని రాహుల్ ప్రవేట్ ఆసుపత్రిని సందర్శించారు.

అనంతరం ఆసుపత్రిలో తనిఖీలు చేశారు. అనుమతి లేకుండా ఆపరేషన్ థియేటర్ పట్ల వైద్యులు ప్రశ్నించారు. ఎంబిబిఎస్ డాక్టర్ హరి నారాయణ పేరు మీద ఆసుపత్రి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ప్రైవేట్ వైద్యులు వైద్యాధికారుల బందానికి వివరించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న ఎంబిబిఎస్ వైద్యుడు హరి నారాయణ లేకుండానే వైద్య సేవలు చేస్తున్నారని జిల్లా అధికారుల బందం గుర్తించినట్టు తెలిపారు. సదర్ ఎంబీబీఎస్ వైద్యుడు లేకుండానే అతని పేరిట ప్రైవేట్ వైద్యుడు ఆపరేషన్ చేస్తున్నట్లు తమ విచారణలో తెలిసిందన్నారు. దీంతో ఆపరేషన్ థియేటర్ ని ఆస్పత్రిని సీజ్ చేస్తున్నట్లు డిప్యూటీ డిఎంహెచ్వో ప్రభు కుమార్ తెలిపారు. ఆస్పత్రి నీ సీజ్ చేసిన విషయాన్ని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ కు నివేదిక అందిస్తున్నామని వారన్నారు. ఆయన వెంట మండల వైద్యాధికారి హిమబిందు జిల్లా వైద్యాధికారి బందం శ్రీనివాస్ శివయ్య సిహెచ్ఓ రమేష్ యాదగిరి ఉన్నారు.

మురుగు కాలువలో రెండేళ్ల చిన్నారి గల్లంతు







నవతెలంగాణ-కంఠేశ్వర్


మురుగు కాలువలో పడి రెండేండ్ల చిన్నారి గల్లంతైంది. ఈ ఘటన అటవీశాఖ కార్యాలయం సమీపంలోని ఆనంద్ నగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. ఆనంద్‌నగర్‌లో నివాసముండే పూజ, మారుతి దంపతుల కూతురు అనన్య(2) ఇంటి వద్ద ఆడుకుంటూ ఉండగా.. ప్రమాదవశాత్తు ఇంటి ముందర ఉన్న మురుగుకాలువలో పడి గల్లంతైంది. కాసేపటికి బాలిక తల్లి ఈ విషయాన్ని గుర్తించి స్థానికులకు సమాచారం ఇచ్చింది. అనంతరం డిజాస్టర్ సిబ్బంది రంగంలోకి దిగి గాలింపు చర్యలు చేపట్టారు. కాగా సాయంత్రం భారీ వర్షం కురువగా అదే సమయంలో కాల్వలో వరద నీటి ప్రవాహం పెరిగింది. అప్పటి వరకు ఇంటి ముందు ఆడుకుంటూ ఉన్న చిన్నారి గల్లంతు కావడంతో కుటుంబీకులు తల్లడిల్లుతున్నారు. మున్సిపల్ కమిషనర్ మకరంద్ ఘటనా స్థలానికి చేరుకొని ఆరా తీశారు. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.

రైతుబీమా కోసం తల్లిని హత్య చేసిన తనయుడు

నవతెలంగాణ-నసురుల్లాబాద్

డబ్బు వ్యామోహంలో పడి సొంత మనుషులనే దూరం చేసుకున్న దారుణ ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా అదే తరహా ఘటన కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోవర్గంలో వెలుగు చూసింది. రైతు బీమా డబ్బుల కోసం తన సొంత తల్లినే హతమార్చాడు ఓ కుమారుడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాన్సువాడ రూరల్ సీఐ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. దుర్కి గ్రామానికి చెందిన మెక్క అంజవ్వ (45)కు మెక్క సాయి రామ్ (23) అనే కుమారుడు, కూతురు సోని ఉన్నారు. గత కొన్ని రోజుల క్రితం తండ్రి సాయిలు ఆకస్మికంగా మృతి చెందడంతో తండ్రి పేర ఉన్న రైతు బీమా డబ్బులు ఇవ్వాలని తల్లి అంజవ్వకు వేధిస్తూవచ్చాడు. మద్యం మత్తుకు బానిసై కన్న తల్లిని కడతేర్చాడు. తల్లిని మంగళవారం సాయంత్రంమే అతి కిరాతకంగా కొడుతూ శారీరకంగా హింసించాడు. మద్యం మత్తులో తల్లిని కట్టెతో ఇష్టవచ్చినట్లు కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. అనంతరం గుట్టు చప్పుడు కాకుండా ఖననం చేయాలని ప్లాన్ వేశాడు. ఉదయం ఈ విషయం గ్రామంలో తెలియడంతో గ్రామస్తులు నిలదీసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి బాన్సువాడ రూరల్ సిఐ సత్యనారాయణ, ఏఎస్ఐ పటేల్ వెంకట్ రావు చేరుకొని వివరాలను సేకరించారు. కొడుకు సాయిని విచారించగా రైతు బీమా డబ్బులు ఇవ్వాలని గతం కొన్ని రోజులుగా కోరినా ఇవ్వక పోవడంతో కట్టెతో కొట్టడంతో తల్లి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. కూతురు సోని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వ్యాయామం చేస్తూ గుండెపోటుతో ఏఎస్ఐ మృతి



నవతెలంగాణ-కంఠేశ్వర్

వ్యాయామం చేస్తుండగా గుడెపోటుతో ఏఎస్ఐ మృతిచెందిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో బుధవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ నగరంలోని 1వ టౌన్ ఏఎస్ఐ దత్తాద్రి (56) గాయత్రినగర్‌లోని తన ఇంట్లో రోజు వారి దినచర్యలో భాగంగా బుధవారం ఉదయం 6 గంటల ప్రాంతంలో వ్యాయామం చేస్తున్నారు. ఈ క్రమంలో హఠాత్తుగా గుండెపోటుకు గురై ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబీకులు ఆందోళనకు గురయ్యారు. వెంటనే ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా అప్పటికే మృతి చెందాడు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- డిటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతన్


మాట్లాడుతున్న శాంతన్

నవతెలంగాణ-ఏర్గట్ల
ప్రభుత్వ విద్యా రంగలో మౌలిక సమస్యలు పరిష్కరించి విద్యారంగ పటిష్ఠతకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శాంతన్ అన్నారు. సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, అర్హత గల పాఠశాలలకు గెజిటెడ్ హెచ్.ఎం పోస్టులను భర్తీచేయాలని, ఎంఈఓ పోస్టులతో పాటు డిప్యూటీ డివో పోస్టులను కూడా సకాలంలో భర్తిచేయాలని కోరారు. మండలంలోని పలు పాఠశాలలను సందర్శించి సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.దాసు, దాసరి పెంటన్న, షేక్ మదర్ పాల్గొన్నారు.

పంట రక్షణకు రైతన్న తంటాలు


పంటచేను చుట్టూ కట్టిన చీరలు

నవతెలంగాణ-బాల్కొండ
వానాకాలం పంట రక్షణకు రైతులు నానా తంటాలు పడుతున్నారు. మొక్కజొన్న పంటను కాపాడుకోవడానికి రైతులు రాత్రింబవళ్ళు చాలా కష్ట పడుతున్నారు. ఒక్కో క్క రైతు ఒక్కో విధంగా తమ పంటను కాపాడడానికి చిన్నపాటి ప్రయోగాన్ని చేస్తున్నారు. పంటను కాపాడడానికి రైతులు చీరలు, గాలి శబ్దం చేసే గంట తదితర వస్తువులను ఉపయోగించి కీటకాలు, పక్షులు, అడవి పందుల బారి నుండి రక్షించుకుంటున్న తీరు చూపరులను ఆకట్టుకుంటుంది. మండలంలోని చిట్టాపూర్ శివారు ప్రాంతంలో జంగం అనిత అనే మహిళా రైతు గాలికి శబ్దం చేసే గంట, పంట చుట్టూ చీరేలు ఏర్పాటు చేసిన తీరుపై అందరూ ఆమెను ప్రశంసిస్తున్నారు.

198 జతల షూస్ అందజేత


విద్యార్థులకు షూస్ అందజేసిన పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తొర్లికొండ గ్రామస్తులు, పాఠశాల పూర్వ విద్యార్థులు వేల్పుల రమేష్, కాటిపల్లి వకీల్ గంగారెడ్డి, కనక రాజేష్ పాఠశాల విద్యార్థులకు 40వేల విలువగల 198 జతల షూస్‌లను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి శ్రీ ఎం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ పాఠశాలలో చదివినందుకు కృతజ్ఞతగా విద్యార్థులకు వారికి తోచిన విధంగా విద్యార్థులకు సేవ చేయడం అభినందనీయం అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయ బృందం కె.సాయిలు, ఎం.రామకృష్ణ, డాక్టర్ నరసింహ, గంగాధర్, మర్కంటి గంగా మోహన్ పాల్గొన్నారు.

పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ

- 50 క్రీడ దుస్తులు, 10 వాలీబాల్స్ అందజేత


క్రీడాదుస్తులు అందజేసిన దాత

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి
మండలంలోని కోనసముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యావేత్త, క్రీడ వేత్త ఏనుగు దయానంద్ రెడ్డి క్రీడా సామాగ్రి వితరణ చేశారు. దయానంద్ రెడ్డి సహకారంతో సుమారు రూ. యాభై వేల విలువైన క్రీడా సామాగ్రిని అందజేశారు. 10 వాలీబాల్ లు, ఒక వాలీబాల్ నెట్, రెండు ఖో ఖో పోల్స్, 50 క్రీడా దుస్తులను పాఠశాలకు అందజేశారు. దాత దయానంద్ రెడ్డికి ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్రి మధుపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు బి.రమేష్ గౌడ్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సాయన్న, కోశాధికారి రాజా గంగారం, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నస్రిన్, కమిటీ సభ్యురాలు జక్కుల రూప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత


చెక్కులు అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి
మండలంలోని నారాయణపేట గ్రామానికి చెందిన 8 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసినట్లు గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజేందర్ తెలిపారు. కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ రవ్వ వెంకట్, మాజీ వార్డ్ సభ్యుడు అనిల్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

260 గ్రాముల గంజాయి పట్టివేత


పట్టుకున్న గంజాయి

నవతెలంగాణ-కంఠేశ్వర్
గంజాయి తరలిస్తున్న పాత నేరస్తుడిని ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు మంగళవారం రాత్రి అరెస్ట్ చేశారు. ఈ మేరకు బుధవారం నగరంలోని ఎన్‌ఫోర్స్‌మెంట్ కార్యాలయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ వెంకటేష్ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఇన్ఫోసిమెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నగరంలోని ఖిల్లా ప్రాంతంలో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ తనిఖీలలో గంజాయి అమ్ముతుండగా షేక్ అస్లాంను అరెస్టు చేసి ఆయన వద్ద నుండి 260 గ్రాముల గంజాయిని, ఒక మొబైల్ ఫోను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు. షేక్ అస్లాంపై గతంలో మూడు కేసులు నమోదైనట్లు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు పంపుతున్నామన్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ వెంకటేష్, ఎస్సై నరసింహ చారి, సిబ్బంది పాల్గొన్నారు.

సుప్రీంకోర్టు జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలి

- పీఓడబ్ల్యూ, పీడీఎస్‌యూ డిమాండ్
- నిందితుడి దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మహిళా నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ/బాల్కొండ
కలకత్తా నగరంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని, సుప్రీంకోర్టు జడ్జిచె న్యాయ విచారణ చేపట్టాలని, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో నిందితుడి దిష్టిబొమ్మను ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం (పీడీఎస్‌యూ-పీఓడబ్ల్యూ) ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. సంధ్యా రాణి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ కలకత్తా నగరంలో డ్యూటీలో ఉన్న జూనియర్ డాక్టర్‌పై అత్యాచారం చేసిన నిందితులను గుర్తించి వారికి ఉరిశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. సెంట్రల్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేసి మహిళలపై జరుగుతున్న దాడులను అరికట్టాలన్నారు. ఇన్ని రోజులు గడుస్తున్న కేంద్ర ప్రభుత్వం మాత్రం మొద్దు నిద్ర వీడట్లేదన్నారు. విద్యార్థులు చదువుకునే ప్రాంతంలో, మహిళలు పని చేసే ప్రాంతాల్లో ఏదో రకంగా వేధిస్తున్నారన్నారు. చట్టాలు రాజకీయ పలుకుబడి ఉన్న వాళ్లకు చుట్టాలుగా మారుతున్నాయని, ఆ విధంగా కాకుండా సుప్రీంకోర్టు జడ్జి న్యాయ విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. ఇటువంటి సంఘటన పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. యువతులను కేవలం సెక్స్ బొమ్మలుగా చూపించే చిత్రాలపై కనీస చర్యలు తీసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. యువత పెడదారి పట్టడానికి డ్రగ్స్, గంజాయి మత్తు పానీయాలు, వీటిని అరికట్టే విధంగా సుప్రీంకోర్టు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు సృజన్, నసీర్, ప్రణయ్, వివేక్, పీఓడబ్ల్యూ జిల్లా సహాయ కార్యదర్శి గౌర, జిల్లా కమిటీ సభ్యులు కీర్తన, నాయకులు పాల్గొన్నారు.

మహిళా డాక్టర్ హత్యను నిరసిస్తూ కేటీఎస్ విద్యార్థుల ర్యాలీ,మానవహారం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

బాల్కొండ : పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరిగిన ఓ మహిళా డాక్టర్ హత్యను ఖండిస్తూ మహిళలపై దాడులను నిరసిస్తూ బుధవారం కృష్ణవేణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ర్యాలీ, మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విజయ్ కర్తన్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఓ మహిళా డాక్టర్‌ను దుండగులు అత్యాచారం చేసి హత్య చేయడం హీనమైన చర్య అని అన్నారు. ఈ ఘటనపై ప్రతి ఒక్కరు స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని పేర్కొన్నారు. విద్యార్థులు పాఠశాల నుంచి శివాజీ చౌక్, పాత బస్టాండ్, వన్నెల బీ ఎక్స్ రోడ్ మీదుగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పాఠశాల ఆవరణంలో విద్యార్థులు రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కోటగిరి భానుచందర్,ఆకుల లక్ష్మణ్,పాఠశాల పర్యవేక్షకులు బి.రాజేందర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు


నిజామాబాద్ సిటీ : ప్లాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, కమిషనర్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ
భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. ఈ మేరకు బుధవారం ఆయన నగర పాలక సంస్థ కమిషనర్ ఎం.మకరంద్‌తో కలిసి బోర్గం(పి) శివారులోని నాన్ లేఅవుట్ ప్లాట్లను పరిశీలించారు. మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ నిర్వహిస్తున్న తీరును కలెక్టర్ పరిశీలించారు. దరఖాస్తుల పరిశీలన సందర్భంగా గమనించిన అంశాలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలని, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నెంబర్లు, ప్లాట్ అప్లికేషన్ల సంఖ్య, రోడ్డు విస్తీర్ణం, ఇనాం భూమి వంటి అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. దరఖాస్తుదారులను అనవసర ఇబ్బందులకు గురిచేయకూడదని, క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్ళడానికి ముందే దరఖాస్తుదారులకు సమాచారం అందిస్తే, వారు ప్లాట్ స్థలంలో అందుబాటులో ఉంటారని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా అది ప్రైవేట్ స్థలమేనా లేక ప్రభుత్వ స్థలమా అన్నది పక్కాగా నిర్ధారించుకోవాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలకు ఆస్కారం లేకుండా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పాదదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఉన్నారు.

- అడిషనల్ కలెక్టర్, డిపిఓ గ్రామాల సందర్శన

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని ఘన్పూర్ గ్రామానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) అంకిత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. గ్రామంలోని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు క్షేత్ర స్తాయి పరిశీలన పనులను తనిఖీ చేసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు సూచనలు సలహాలు అందజేశారు. అడిషినల్ కలెక్టర్ అంకిత్ రాజ్ వెంట ఎంపిడిఓ రవీందర్, ఎంపిఓ శ్రీనివాస్ గౌడ్, యంఆర్ఐ సంతోష్, ఇరిగేషన్ శాఖ ఏఈ శ్రీచంద్, పంచాయతి కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

ఆర్మూర్: పట్టణంలో ఎల్ఆర్ఎస్ 2020లో దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్స్ ప్రాసెసింగ్ ప్రక్రియను స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ అంకిత్ బుధవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ ఆంజనేయులు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశోక్ ఇరిగేషన్ ఏఈ పవన్ పాల్గొన్నారు.

తడపాకల్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

ఏర్గట్ల: మండలంలోని తడపాకల్ గ్రామంలో ఆర్.ఐ. సదానందం,ఎంపీఓ శివ చరణ్ ఆధ్వర్యంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాల్లో స్థలాలు కొనుగోలు చేసిన వారు గత నాలుగు సంవత్సరాల క్రితం ఎల్ఆర్ఎస్(లే అవుట్ క్రమబద్ధీకరణ)కోసం దరఖాస్తు చేసుకోగా వాటిని బుధవారం పరిశీలించామని అన్నారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శి రాకేష్, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ యాప్ ద్వారా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన

డిచ్‌పల్లి: ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యటించి మొబైల్ యాప్ ద్వారా పరిశీలించారు. బుధవారం ఇందల్ వాయి మండలంలోని అమ్సన్ పల్లి, యెల్ల రెడ్డిపల్లి గ్రామాల్లో ఎల్ఆర్ఎస్‌లో వచ్చిన దరఖాస్తులను నిజామాబాద్ డిఎల్‌పిఓ శ్రీనివాస్, ఎంపిఓ రాజ్ కాంత్ రావు, మండల రెవెన్యూ అధికారి మోహన్, ఇరిగేషన్ శాఖ ఏఈ మాధురిలతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి, ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్లైన్లో నమోదు ఉండే విధంగా చూడాలని డి ఎల్‌పిఓ శ్రీనివాస్ అన్నారు. ఎల్ఆర్ఎస్‌లో చేసుకున్న దరఖాస్తుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి జియో ట్యాగింగ్ ద్వారా ఎల్ ఆర్ ఎస్ 2020యాప్‌లో నమోదు చేసినట్లు ఎంపిఓ రాజ్ కాంత్ రావు తెలిపారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శులు అశ్వంత్, సంధ్యా, ఎర్రోళ్ల సాయన్న దరఖాస్తు దారులు పాల్గొన్నారు.


డిచ్‌పల్లిలో...


ఏర్గట్ల:

39వ డివిజన్‌లో పర్యటించిన మున్సిపల్ కమిషనర్


పారిశుధ్యాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

నవతెలంగాణ-కంఠేశ్వర్
నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 39వ డివిజన్లో నిజామాబాద్ నగరపాలక సంస్థ కమిషనర్ మంద మకరంద్ బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మున్సిపల్ కమిషనర్ పారిశుధ్య పనులు, డ్రైనేజీవ్యవస్థ నిర్వహణ, తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైటింగ్, వనమహోత్సవం, అభివృద్ధి పనులు, కాలనీ సమస్యలు మొదలైనవి అన్ని విభాగాల అధికారులతో కలిసి పరిశీలించారు. ఎలాంటి సమస్యలు తలెత్తిన సంబంధిత కార్పొరేటర్ లేదా ప్రజలు నేరుగా మున్సిపల్ కార్యాలయంలో స్పందించి సమస్య పట్ల వివరాలు తెలియజేయాలన్నారు. 39వ డివిజన్ కార్పొరేటర్ లలిత కృష్ణ, నిజామాబాద్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెర్కిట్‌లో కత్తిపోట్ల కలకలం

నవతెలంగాణ-ఆర్మూర్
మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ చౌరస్తా వద్ద ఇద్దరు యువకులు మధ్య మంగళవారం సాయంత్రం మద్యం మత్తులో గొడవకు దిగారు. బండి మహేష్, ఆకుల ప్రశాంత్ అనే ఇద్దరు వ్యక్తులు మద్యం షాప్‌లో పర్మిట్ రూంలో మద్యం సేవింఎవరు. ఇరువురి మధ్య మాట మాట పెరిగి ప్రశాంత్ అతని వద్ద ఉన్న కత్తితో మహేష్‌పై దాడి చేయగా అతనికి తీవ్ర గాయాలయ్యాయి. కత్తితో మహేష్‌ను గాయపరచగా ప్రశాంత్ అక్కడి నుండి పరార్ అయ్యాడు. ఘటశ్రీవ స్థలానికి పట్టణ పోలీసులు చేరుకొని పరిసరాలను పరిశీలించారు. చికిత్స నిమిత్తం మహేష్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త తీసుకోవాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి
సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ చిక్కున్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోగల తిర్మన్ పల్లి ఆరోగ్య ఉపకేంద్రం పరిధిలోని గంగారం తండాలో ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య శిబిరంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ పాల్గొని మాట్లాడారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, చికున్ గునియా లాంటి వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని వివరించారు.ఇంటి పరిసరాలలో నీటి నిలువలను నిల్వ లేకుండా చూడాలని గ్రామ పంచాయతీ కార్యదర్శి సింగోటంకు ఆదేశించారు. దోమలు పెరగకుండా మురుగునీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త భానుప్రియ, ఆనంద్, ఆశా కార్యకర్తలు పాశం జ్యోతి, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఆంక్షలులేకుండా రుణమాఫీకోసం నేడు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్
రుణమాఫీకి సంబంధించి ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులందరికీ రుణాన్ని మాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భారత రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం కొనసాగుతుందని చెబుతున్నారన్నారు. ఎవరికీ తోచిన విధంగా వారు మాట్లాడుతూ రైతన్నలను అయోమయానికి, ఆవేదనకు గురి చేయటమేమిటనీ ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో నిరసన తెలపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో రైతన్నలు హాజరవ్వాలని కోరారు

మిషన్ భగీరథ గ్రిడ్ ఆపరేటర్ల నిరసన

నవతెలంగాణ-బాల్కొండ
మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామ శివారులో ఉన్న మిషన్ భగీరథ గ్రిడ్ వద్ద పంపు ఆపరేటర్లు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పంపు ఆపరేటర్లకు గత 6 నెలలుగా జీతాలు ఇవ్వట్లేదని వెంటనే జీతాలు చెల్లించాలని కోరారు. పగలనక రాత్రనక విధులు నిర్వహిస్తున్న తమకు వేతనాలు పెండింగ్ పెట్టడం దారుణమని మండిపడ్డారు. మిషన్ భగీరథ పంపు వద్ద ఆపరేటర్లు మోటార్లను బందు చేసి నిరసన వ్యక్తం చేశారు.

పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

- టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్

నవతెలంగాణ-కంఠేశ్వర్
సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను ఈ కుబేర్ నుండి వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం టిపిటిఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు వెనిగల్ల సురేష్ అధ్యక్షతన జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ సభ్యులు పూలాంగ్, ఖలీల్ వాడి, సారంగాపూర్ పాఠశాలలో సభ్యత్వం చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నాగిరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు అశోక్ కుమార్ మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా అనేక బిల్లులను నిధులు లేవు అనే కారణంతో విడుదల చేయకపోవడం కడు బాధాకరమన్నారు జిపిఎఫ్‌కు సంబంధించిన ఉపాధ్యాయుల డబ్బులను వేయడానికి నిధుల్లేవనడం శోచనీయమన్నారు. మెడికల్ బిల్లులు, టిఎస్‌జిఎల్ఐఎఫ్ లోన్స్ మొదలైన బిల్లులు వెంటనే విడుదల చేయాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నాగిరెడ్డి మాట్లాడుతూ.. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు కూడా వెంటనే కల్పించి అందరికీ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు వెనిగల్ల సురేష్, ల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు అరవింద్, ఫరూక్ జిల్లా కార్యదర్శి మల్లేశం ఇబ్రహీం మొదలగువారు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

- ట్రాఫిక్ సీఐ ఓడి రమేష్
- సివి రామన్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన



మాట్లాడుతున్న ట్రాఫిక్ సీఐ

నవతెలంగాణ-ఆర్మూర్
పోలీస్ కళా బందం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని సివి రామన్ కళాశాలలోలి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద రెడ్డి, ట్రాఫిక్ సిఐ ఓడి రమేష్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు అందరూ ఖచ్చితంగా పాటించాలని అన్నారు. వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ ఖచ్చితంగా ఉండాలని, హెల్మెట్ ధరించాలని తెలిపారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని, త్రిబుల్ డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనాలు నడపొద్దని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించిన వారికీ జరిమానాలు విధిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జాకీర్ హుస్సేన్, కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు


ప్రత్యేక కౌంటర్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో

నవతెలంగాణ-నందిపేట్
లబ్ధి పొందని రుణమాఫీ తుల నుంచి దరఖాస్తులను అధికారులు బుధవారం స్వీకరించారు. వివిధ కారణాలతో రుణమాఫీ కానీ రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించినందుకు ప్రభుత్వం మండలానికి ఒక ప్రత్యేక నోడల్ అధికారిని నియమించింది. ఐతే వీటిని స్వీకరించేందుకు గ్రామాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసింది. వెల్మల్ గ్రామంలో ఆర్డీవో రాజాగౌడ్, ఎమ్మార్వో అనిల్ కుమార్, వ్యవసాయ అధికారి జ్యోత్స భవానితో కలసి కౌంటర్‌ను పరిశీలించారు. ఏ కారణాలతో రుణమాఫీ కాలేదో రైతులకు వివరించారు. రుణమాఫీ కానీ రైతులు రుణమాఫీ ఫిర్యాదు దరఖాస్తు ఫారంలో రైతు వివరాలు నమోదు చేసి కౌంటర్లలో ఇవ్వాలని సూచించారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి

- ఎండిఓ గోపాలకృష్ణ

నవతెలంగాణ-బిచ్కుంద

ఉద్యోగులు తమ విధుల పట్ల అశ్రద్ధ వహించకుండా సమయపాలన తప్పక పాటించాలని ఏండీఓ గోపాలకృష్ణ అన్నారు. బుధవారం మండలంలోని గోపన్ పల్లి గ్రామంలో అంగన్వాడీ సెంటర్, పాఠశాలలోని మధ్యాహ్న భోజనం రికార్డులు, పిల్లల నమోదు మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వండి విద్యార్థులకు వడ్డించాలని ఉపాధ్యాయులకు సూచించారు. శాంతాపూర్ గ్రామంలో సబ్ సెంటర్లో ఆరోగ్య సిబ్బంది నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆయన వెంట గ్రామ కార్యదర్శిలు ఉన్నారు.



మాట్లాడుతున్న ఎండిఓ గోపాలకృష్ణ

భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ వైద్య శిబిరం

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని భవిత ప్రత్యేక పాఠశాలలో ప్రత్యేక అవసరాలు గల నరాల బలహీనతతో బాధపడుతున్న విద్యార్థులకు డాక్టర్ సారిక వ్యాయామ పరీక్ష చేశారు. మండల కేంద్రంలోని పాఠశాలలో ప్రతివారం నిర్వహించబడుతాయని మండల రిసోర్స్ టీచర్లు పెంటయ్య, సాయన్నలు తెలిపారు. ఈ అవకాశాన్ని దివ్యాంగులైన పిల్లలు వినియోగించుకోవాలని వారు తెలిపారు. ఈ ఫిజియోథెరపీ క్యాంపులో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ఎస్సీ వర్గీకరణ వద్దు

నవతెలంగాణ-విలేకరుల బృందం

మద్నూర్: ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పును నిరసిస్తూ భారత్ బంద్‌లో భాగంగా ఉమ్మడి మండలంలోని మద్నూర్, డోంగ్లి, మండల కేంద్రాలతో పాటు మండలంలోని మేనూర్ గ్రామంలో బుధవారం మాల పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో బంద్ ఆందోళనలు చేపట్టారు. ర్యాలీలు నిర్వహించి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. "వర్గీకరణ వద్దు ఐక్యతే ముద్దు" అని నినాదాలు చేశారు. మాల పొలిటికల్ జేఏసీ కామారెడ్డి జిల్లా చైర్మన్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు వెనక్కి తీసుకోవాలన్నారు. ఎస్సీ వర్గంలో 59 ఉప కులాలు బలంగా ఉన్నామని వర్గీకరణతో వర్గాలుగా విడిపోయి విభేదాలు వస్తాయన్నారు. కొందరు రాజకీయ ప్రయోజనాల కోసమే వర్గీకరణ కావాలని కోరుకుంటున్నారు. ఎస్సీలో ఉన్న 59 కులాలు, దేశవ్యాప్తంగా ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆకాష్, మారుతి, సుధీర్, జైపాల్, సందీప్, గంగాధర్ ఎస్సీ మాలలు, ఉప కులాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకులను ముందస్తు అరెస్టు..

రెంజల్ : ఎస్సీ వర్గీకరణను నిరసిస్తూ భారత్ బంద్‌కు పిలుపునివ్వడంతో మండలంలోని మాల మహానాడు నాయకులను ముందస్తుగా అదుపులోకి తీసుకున్న ఎస్సై ఈ.సాయన్న పేర్కొన్నారు. బుధవారం మండలంలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా వారిని అదుపులోకి తీసుకొని వ్యక్తిగత పూచికత్తుపై వారిని విడుదల చేశామని ఆయన పేర్కొన్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో జక్కుల సంతోష్, అనంతరావు, సిద్ధ సాయిలు, రవీంద్రబాబు, తదితరులు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా నిరసన..

మండలంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన మాల మహానాడు నాయకులు. మండలంలోని వాణిజ్య వ్యాపార సముదాయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మూసి వేశారు. మండలంలోని తాడ్బిలోలి గ్రామంలో మాల మహానాడు నాయకుల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణను వెంటనే నిలిపివేయాలని, ఏ నీడల పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని మాల మహానాడు నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ఎడపల్లి: ఎస్సి వర్గీకరణ బిల్లు పార్లమెంట్.. శాసన సభలో బిల్లు అమలు చేయద్దు. మాల మహానాడు బోధన్ డివిజన్ నాయకులు, డిమాండ్ చేశారు. ఎడపల్లి, బోధన్, మండలాలో మాల మహనాడు రాష్ట్ర కమిటీ పిలుపులో



బోధన్: ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

బాగంగా మాల మాహనాడు నాయకులను మండలంలో పోలీసులు అరెస్ట్ చేశారు. సొంత పూచ్చికత్తపై పోలీసలు విడుదల చేశారు. అనంతరం మాల మాహనాడు రాష్ట్ర కార్య దర్శి. నీరాడి ఈశ్వర్ మాట్లాడారు.. ఎస్సి వర్గీకరణపై సుప్రీమ్ కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం భారత్ బంద్ పిలుపు ఇ వ్వడం జరిగిందని ఈశ్వర్ తెలిపారు. కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాల మాహనాడు జిల్లా కార్యదర్శి నీరది రవి, బోధన్ డివిజన్ అధ్యక్షులు శ్రావణ్ కూమార్, బిస్పి జిల్లా అధ్యక్షులు సింగర్ పాండు, ఎడపల్లి మండల, మాలమాహ నాడు కార్యాదర్శి ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు సూర్య కాంత్, ఇప్ప సాయిలు, గంగాధర్, సంజీవ్, గౌతమ్ కుమార్, వాగు మరే సిద్దార్థ, అయా గ్రామాల్లోని, మాల మాహనాడు సంఘం నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

ఎస్సి, ఎస్టీ బందు విజయవంతం

వర్ని(చందూర్): ఎస్టీ వర్గీకరణపై ఏడుగురు జడ్జిల ధర్మసనం ఇచ్చిన తీర్పును పునాసమీక్షించుకోవాలని చందూర్ మండల, ఘనపూర్ గ్రామ మాల ఉపకులాల సంఘం నాయకులు టి.సాయిలు, పోతారాజు మహేందర్ అన్నారు. జాతులను ఏకం చేయాలి గాని విడగొట్టరా రాదని ఇచ్చిన అర్ధకల్ 341 కి వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పును వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేసిన్నారు.ఎసి, ఎస్టీ ల రిజర్వేషన్ల పై క్రిమిలేయర్ పద్ధతి రుద్దుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొబోతున్న నిర్ణయాన్ని వ్యతిరేకస్తున్నామని అన్నారు.ఈ తీర్పు పై నిరసనగా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, ప్రవేట్ పాఠశాలను బందు చేయించారు. తదుపరి సెంటర్ లో మనహారం చేసిన్నారు. ఈ కార్యక్రమం లో కరెంగా సాయిలు, గైని సాయిలు, పోతారాజు కొక్కొండు, బేగరి నరహరి గంగాడోళ్ళ సంజీవ్,, నిరడి కష్ణ, గైని గంగాధర్,మెకానిక్ గంగాధర్, లక్ష్మపూర్ భాస్కర్, ఇందూర్ సాయిలు, అశోక్,ఘనపూర్, చందూర్ గ్రామాల ఎస్సీ (మాల) సంఘ సభ్యులుపాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్ట్..

ఎస్సి, ఎస్టీ వర్గీకరణలో భాగంగా ముందస్తుగా మాల మహనాడు నాయకులను పోలీస్‌లు అరెస్టు చేసి స్టేషన్‌కు



నసురుల్లాబాద్‌లో...

తరలించారు. ఈ సందర్భంగా మాల మహానాడు జాడిగే బస్వంత్ మాట్లాడుతూ.. ఎస్సి, ఎస్టీ వర్గీకరణ అనేది ఒకరి నుంచి ఒకరిని విడదిస్తూ పాలన చేయటం కోసం ప్రయత్నం చేస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు. తమకు దేశంలో స్వేచ్ఛ ఉండగా ప్రభుత్వాలను, కోర్టు తీర్పులను నిలడిస్తే అరెస్ట్ చేపిస్తారా, ఇది కేంద్ర ప్రభుత్వ కుట్ర కాదా అని నిలదీసిన్నారు. తగిలేపల్లి, గోపి, ఇతర గ్రామల మాల మహానాడు నాయకులు ఉన్నారు.

బంద్ ప్రశాంతం..

కోటగిరి/పోతంగల్ : కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మీర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ నాయకులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర పిలుపుమేరకు భారత్ బంద్ పిలుపులో భాగంగా, కోటగిరిలో బంద్ పాటించారు. ఈ సందర్భంగా మీర్జాపూర్ చిన్న సాయన్న, రాములు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ వద్దురా కలిసి ఉండటం ముద్దురా అనే నినాదంతో పాత్రికేయులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇద్దరు కలిసి మాల మాదిగలను విడగొట్టడానికి సుప్రీంకోర్టు ద్వారా వర్గీకరణ తీర్పు తీసుకురావడం జరిగిందన్నారు. మాల మాదిగ కులాలను విడగొట్టి పరిపాలించడానికి వాళ్ళు కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మిర్జాపూర్ చిన్న సాయన్న, ఉపాధ్యక్షులు కాలే సాయిలు, పుప్పల సైదయ్య, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బ్యాగరి రాములు, జంగం సాయిలు, పాల గంగారం, కొత్తపల్లి అధ్యక్షుడు పుప్పల మారుతి సాయిరాం సాయి సతీష్, శివ శంకర్, పోతంగల్ వీరేందర్, దోమలేడి గౌతమ్, రవి, ఎత్తొండ సంజు, తుకారాం శంకర్, మొగులప్ప కోడిచర్ల బాబు, ఈవంత్ రావు, రవి సాయిబాబా, సోంపూర్ సత్యపాల్ రాహుల్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

బాన్సువాడలో భారీ ర్యాలీ, ధర్నా..

బాన్సువాడ (నసురుల్లాబాద్) :

బాన్సువాడ డివిజన్ పరిధిలో ఎస్సి వర్గీకరణకు నిరసనగా నసురుల్లాబాద్, బీర్కూర్, బాన్సువాడ మండలల్లో ర్యాలీలు, ధర్నా చేశారు. బుధవారం బాన్సువాడ పట్టణంలో అంబెద్కర్ విగ్రహం నుంచి ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ర్యాలీలో వెళ్లి ఆర్డీఓకు వినతిపత్రం అందజేశారు. అలాగే నసురుల్లాబాద్ మండల కేంద్రంలో భారత్ బంద్ పిలుపుమేరకు ఎస్సీ, ఎస్టీ ఉప కులాల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఎస్సీ, ఎస్టీ వర్గీకరణను తక్షణం రద్దు కొరకు నిరసిస్తూ నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని వాణిజ్య వ్యాపార సముదాయాల దుకాణాలు హెూటళ్ల స్వచ్ఛందంగా బందుకు సహకరించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు బంధు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో .బాన్సువాడ నాయకులు ఆనంద్, ప్రవీణ్ నసురుల్లాబాద్ నాయకులు ఉల్లెంగ బాలసాయిలు, నీరడీ లక్ష్మణ్, గైనపోశెట్టి, శ్రీనివాస్, గైని శ్రీనివాస్, గౌడి నర్సింలు, ఉల్లెంగ చిన్న సంగయ్య, మహేష్, సాయి కుమార్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్ : బీఎస్పీ, మాలమహానాడు ఇచ్చిన భారత్ బంద్ పిలుపులో భాగంగా బోధన్‌లో బంద్ పాక్షికంగా సాగింది. మాలమహానాడు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు చేపట్టిన నిరసన ర్యాలీని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అంతకు ముందు నాయకులు అంబేద్కర్ చౌరస్తాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా నినాదాలు చేశారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాల మహానాడు సీనియర్ నాయకులు, వాగ్మారే సూర్యకాంత్, డిస్కో సాయిలు, సంజీవ్, నవీన్, ఇందూర్ సాయిలు, చరణ్, తదితరులు పాల్గొన్నారు.

కోటగిరి: మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాల మహానాడు మండల అధ్యక్షుడు మీర్జాపూర్ చిన్న సాయన్న ఆధ్వర్యంలో వివిధ గ్రామాల అంబేద్కర్ సంఘ నాయకులు ప్రధాన కార్యదర్శులు రాష్ట్ర పిలుపుమేరకు భారత్ బంద్ పిలుపులో భాగంగా కోటగిరిలో బంద్ పాటించారు.

లింగంపేట్ : మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాల మహానాడు బంద్ పిలుపుమేరకు వ్యాపార సముదాయాలు, ప్రైవేటు పాఠశాలలు, హెూటల్లు, స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలవేసి తహసీల్దార్‌కి మెమోరండం ఇచ్చారు. కార్యక్రమంలో ముదాం సాయిలు, మాల కమ్మరి వివేకానంద, బండి రాజయ్య, కొండ లక్ష్మణ్, బ్యాగరీ సాయిలు, మన్నెశ్రీనివాస్ జీవన్, సాయిబాబా, సిహెచ్ సాయిలు, టి.సంతోష్, ముధం స్వామి దాస్, వివిధ గ్రామాల మాల మహానాడు సభ్యులు పాల్గొన్నారు.

డెంగ్యూ వ్యాధితో ప్రజల ప్రాణాలు పోతున్న ఎస్‌డిపి మిషన్‌ను ప్రారంభించరా..

- ప్రభుత్వ వైద్యశాలలో వృథాగా పడి ఉన్న లక్షల రూపాయల ఎస్‌డిపి మిషన్
- టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు

నవతెలంగాణ-కామారెడ్డి

డెంగ్యూ వ్యాధితో ప్రజల ప్రాణాలు పోతున్న ఎస్‌డిపి మిషన్‌ను ప్రారంభించరా అని టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాలలో సంవత్సర కాలం క్రితం డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారిని కాపాడాలని ఉద్దేశంతో సుమారుగా రూ.40లక్షల ఖర్చు చేసి సింగిల్ డోనర్ ప్లేట్‌లెట్స్ (ఎస్‌డీపీ) మిషన్‌ను తీసుకువచ్చినట్టు తెలిపారు. బుధవారమిక్కడ ఆయన మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఆ మిషన్‌కు కావలసిన అనుమతులను తీసుకు రావడంలో వైద్య అధికారుల నిర్లక్ష్యం వలన పేదల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా డెంగ్యూ కేసులు విపరీతంగా పెరుగుతున్నాయని, ఇప్పటికే జిల్లాలో కొంతమంది డెంగ్యూ వ్యాధితో ప్రాణాలను కోల్పోవడం జరిగిందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ సంబంధిత వైద్య అధికారులు స్పందించి ఈ మిషన్‌ను ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభించిన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని చిన్న ఎక్లారా, కొడిచర, గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా చెడిపోవడం ఇరు గ్రామాల ప్రజలకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేక మీ బాధలు నేను చూడలేను అంటూ జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ఆ రెండు గ్రామాల రహదారి రోడ్డుకు మొరం మరమ్మత్తులు, పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రోడ్డు సౌకర్యం గురించి ప్రజలు నా దష్టికి తీసుకురావడం సంతోషకరమైన విషయమని చెడిపోయిన రోడ్డు మొరం మట్టితో బాగు చేయించి ఆ తర్వాత బీటీ రోడ్డు వేయించే బాధ్యత తీసుకుంటానని ఇరు గ్రామాల ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చిన్న ఏక్లారా కొడిచెర గ్రామానికి నాయకులు, ఆయా గ్రామాల పెద్దలు, గ్రామస్తులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గడ్డి మందు పిచికారి చేయాలి



వినతి పత్రం అందజేస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

మున్సిపల్ పరిధిలోని 11వ వార్డు లింగారెడ్డిపేట్ ఎస్సీ కాలనీలో గడ్డి మందు పిచికారి చేయించాలని మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం బుధవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వీధుల్లోని సీసీ రోడ్లు, మురికి కాలువలు, ఇళ్ల మధ్య ఖాళీ ప్రదేశాలలో ఇటీవల కురిసిన వర్షానికి గడ్డి పొదలు విచ్చలవిడిగా పెరిగి దోమలు, పాములు ప్రమాదకరంగా వ్యాప్తి చెందుతున్నాయన్నారు. కాలనీ ప్రజలు అనారోగ్యానికి గురై ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు మున్సిపల్ వారి దృష్టికి తీసుకెళ్లిన గడ్డి మందు స్ప్రే చేయించడం లేదని ఆరోపించారు. తక్షణమే గడ్డి మందు పిచికారి చేయించి దోమలు పాములను నివారించి తమని రక్షించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో స్థానికులు కిషన్, మహేష్, యాదగిరి, బాబు, గంగారం, తదితరులు పాల్గొన్నారు.

జీరో బిల్ సవరణకు అవకాశం

నవతెలంగాణ-నిజాంసాగర్

మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయంలో జీరో బిల్ రాని అటువంటి వారికి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సవరణకు అవకాశం వచ్చిందని మండల పరిషత్ అభివద్ధి అధికారి గంగాధర్ అన్నారు. మండలంలో ఎవరికైతే జీరో బిల్ రానివారు ఉన్నారో వారు వెంటనే చేసుకోవాలని ఆయన అన్నారు.

చేపల పెంపకంపై అవగాహన

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చేపల పెంపకానికి సంబంధించిన లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు. చేపల పెంపకం చేపట్టే విధానం చేపల పెంపకం ద్వారా వచ్చే లాభాలు తదితర విషయాలను డీపీఎం రమేష్‌బాబు లబ్దిదారులకు వివరించారు. కార్యక్రమంలో ఎల్‌డిఎంరవి కాంత్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్, ఎంపీడీవో గోపాలకష్ణ, ఎస్బిఐ, కెనరా బ్యాంక్ మేనేజర్లు చంద్రశేఖర్, బీమ్‌రావు లబ్ధిదారులు, ఐకెపి సిబ్బంది ఉన్నారు.

రెడ్డిపేటలో వైద్య శిబిరం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డి పేటలో అన్నారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు మానస ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. పలువురు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



పలువురికి వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

లేడీ టూటర్ పోస్టు ఖాళీ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ షెడ్యూల్డ్ కులాల వసతి గృహంలో లేడీ టూటర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్లు బుధవారం వార్డెన్ శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులకు హిందీ, గణితం బోధించుటకు డిగ్రీ, బీఈడీ అర్హత కలిగిన మహిళా అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. హాస్టల్లో పార్ట్‌టైం టూటర్‌గా పని చేయడానికి ఆసక్తిగల అభ్యర్థులు తమ అర్హత సర్టిఫికెట్లతో నేరుగా పట్టణంలోని కోర్టు సమీపంలో గల హాస్టల్లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు

- పోచారంకు క్యాబినెట్ పదవి
- హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సురుల్లాబాద్

మాజీ స్పీకర్, మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డికి రాష్ట్ర వ్యవసాయ సలహాదారునిగా నియమించిన సీఎం రేవంత్‌రెడ్డికి, సోనియాగాంధీకి, రాహుల్ గాంధీకి, మల్లికార్జున్ ఖర్గే, మంత్రివర్గనికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం మండలంలోని అంకోల్ క్యాంప్‌లో విలేకర్ల సమావేశంలో పెర్క శ్రీనివాస్ మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంపై మంచి అవగాహన ఉన్న పోచారంకు రాష్ట్ర వ్యవసాయ సలహాదారునిగా పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో టీడీపీ హయాంలోను గులాబీ ప్రభుత్వంలో



సీఎంకు కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు

మంత్రులుగా పని చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పోచారం వ్యవసాయ శాఖ మంత్రిగా కేటాయించారు. ఆ తర్వాత శాసన సభాపతిగా పనిచేశారు. ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో భారస పార్టీ నుంచి బాన్సువాడ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి సలహా మేరకు పోచారం శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి సేవలను కాంగ్రెస్ ప్రభుత్వం వినియోగించుకోవాలని ఉద్దేశంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పోచారం శ్రీనివాస్‌రెడ్డికి వ్యవసాయ శాఖ సలహాదారుడుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అన్ని శాఖలపై పట్టు గల పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం మంచి పదవి రావడంతో బాన్సువాడ మరింత అభివద్ధి జరుగుతుందన్నారు. బాన్సువాడకు రాష్ట్ర ఆగ్రో చైర్మన్ పదవి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుని పదవి పోచారంకు ఇచ్చిన కాంగ్రెస్ అధిష్టానంకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. దీనితో బాన్సువాడ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సర్వత్ర హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పెర్క శ్రీనివాస్, మాజీ ఎంపిపి పాల్యా విఠల్, రాము, కంది మల్లేష్, ప్రతాప్ సింగ్, పసుపుల, శ్రీనివాస్, రణప్రతాప్, అజ్గర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

నవతెలంగాణ-కామారెడ్డి

కలకత్తలో మెడికల్ విద్యార్థినిపై లైంగికదాడి హత్య ఘటనపై ఐఎంఏ, బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ నాయకులు మాట్లాడుతూ.. ఇప్పుడు న్యాయం జరగకుంటే ఎప్పుడు జరగదని వెంటనే విచారణ చేసి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఎన్ని చట్టాలు ఉన్నా అవి పని చేయడం లేదని, ఇంకా కఠినతరమైన చట్టాలను తీసుకురావాలన్నారు. విచారణ పేరుతో జాతీయం చేయవద్దన్నారు. అనంతరం బార్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. భారతదేశంలో డాక్టర్లను దేవతల తర్వాత దేవతలుగా కొలిచే ఆచారం ఉందని అలాంటి వారికి దేశంలో రక్షణ లేకుండా పోతే దేశాన్ని ఎవరు రక్షిస్తారన్నారు. అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ.. పవిత్రమైన వత్తిలో ఉన్న మహిళను హింసించి చంపడంలో ఆ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్‌పై సైతం అనుమానాలు ఉన్నాయనీ, ఆమె కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి మీ అమ్మాయి ఆత్మహత్య చేసుకుంది రమ్మని చెప్పడంలోనే హనుమానాలు ఉన్నాయన్నారు. మొదటగా విచారించవలసింది ఆ ప్రొఫెసర్‌నే అని, ఆ కళాశాలపై గతంలోనూ ఆరోపణలు వచ్చినట్లు తెలుస్తోందన్నారు. ఇందులో ఒక ఎంపీ కుమారుడు ఉండడంతోనే ఈ విచారణ జపం జరుగుతుందని, రాజకీయ నాయకుల పిల్లలను తప్పించేందుకు ఏదో ఒకరిని చూపెట్టి ఇతనే చేశాడని చెప్పడం సరికాదని, పోస్టుమార్టంలో సైతం ఒకరు చేసినది కాదని తేలిందన్నారు.


అక్కడి పోలీసు వ్యవస్థ రాజకీయాలకు లొంగి అక్కడ ఉన్న సాక్ష్యాలను తొలగించిందనీ, దీనిపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి నిజానిధారణ చేసి దేశ ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని, నిజమైన నిందితులకు కఠిన శిక్ష వేయాలని కోరుతున్నామన్నారు. ఆ దుండగులను బహిరంగంగా ఉరితీయాలి అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రమణ, కార్యదర్శి డాక్టర్ అరవింద్ గౌడ్, డాక్టర్ పుట్ట మల్లికార్జున్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోల శ్రీకాంత్‌గౌడ్, ఉపాధ్యక్షుడు చింతల గోపి, జగన్నాథం క్యాతం సిద్ధ రాములు, అమతారావు ఎస్.కే. సలీం, శ్యాం గోపాల్‌రావు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల బాబు, బామ్ సేఫ్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



కొవ్వత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

విద్యాప్రమాణాలు సాధించే దిశగా విద్యాబోధన ఉండాలి

- ఎంఈవో



మాట్లాడుతున్న ఎంఈవో

నవతెలంగాణ-పిట్లం

విద్యా ప్రమాణాలు సాధించే దిశగా విద్యాబోధన ఉండాలని మండల విద్యాధికారి దేవి సింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ (బాలుర) ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రారంభ పరీక్ష నిర్వహించి అందుకనుగుణంగా విద్యా ప్రమాణాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. విద్యార్థుల హాజరు ప్రతిరోజు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనములో నాణ్యత పరిశీలిస్తూ ఆన్‌లైన్ నమోదు చేయాలన్నారు. యుడైస్‌ప్లస్ ద్వారా విద్యార్థుల, ఉపాధ్యాయుల వివరాలను అప్డేట్ చేయాలని సూచించారు. అనంతరం మండల నోడల్ అధికారి రమణ రావు మాట్లాడుతూ.. విద్యార్థుల కనీస సామర్థ్యాలు ఈ విధంగా బోధన నిర్వహిస్తూ, ప్రతి నెల మూడో శనివారం పాఠశాల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతి గురించి చర్చించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సూరి, శ్రీలత, అనురాధ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హైమద్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
గురువారం | ఆగస్టు 22, 2024 | www.navatelangana.com

రైతులందరికీ రుణమాఫీ చేయాలి

ఎమ్మార్వోకు వినతి

నవతెలంగాణ-నవీపేట్

రైతులందరికీ రుణమాఫీ చేయాలని ఈఐకేఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో నారాయణకు బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేవేందర్ సింగ్ మాట్లాడుతూ సాంకేతిక లోపాల కారణంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాకపోవడంతో తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే సాంకేతిక లోపాలను తొలగించి రైతులందరికీ రుణమాఫీ అందేలా చూడాలని కోరారుకమంలో నాయకులు కిషన్ తదితరులు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నయాకులు

మాల మహానాడు ఆధ్వర్యంలో రాస్తారోకో

నవతెలంగాణ-నవీపేట్

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మండల మాల మహానాడు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బుధవారం ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణ వల్ల ఎస్సీలోని కొన్ని వర్గాలు చాలా నష్టపోతున్నాయని అన్నారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. రాస్తారోకో చేస్తున్న నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు బుచ్చన్న, సాయిలు, రాజు, రాములు, శ్యామ్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.



సిబ్బంది సమయ పాలన పాటించాలి

- డిపిఓ తరుణ్ కుమార్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ధర్మారం (బీ) గ్రామాన్ని జిల్లా పంచాయతీ అధికారి చక్రవర్తి తరుణ్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేసి గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఎల్ఆర్ఎస్ సర్వే పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది సమయపాలన పాటించాలని, చెత్తాచెదారాన్ని తొలగించాలని ఆదేశించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి సురేంద్ర, మొగుల్లూరు, తదితరులు ఉన్నారు.

గృహజ్యోతికి దరఖాస్తు చేసుకోవాలి

- విద్యుత్ ఏఈ రవి

నవతెలంగాణ-ముప్కాల్

అర్హులైన లబ్ధిదారులు గృహజ్యోతి కోసం దరఖాస్తు చేసుకోవాలని విద్యుత్తు అధికారి ఏఈ రవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జీరో విద్యుత్ బిల్లు రాని వారు అపోహలకు పాల్పడవద్దని సూచించారు. ప్రజాపాలన రసీదుతో పాటు తెల్లరేషన్ కార్డ్, ఆధార్ కార్డు, ఫోన్ నంబరుతో మండల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తును అందజేయాలని అన్నారు. అన్ని విధాలా అర్హతలు ఉంటే అట్టి దరఖాస్తు దారునికి మరుసటి రోజు గృహజ్యోతి '0' బిల్లు వస్తుందని వెల్లడించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో జీరో బిల్లు రాని వారు, అర్హులైన వారు గృహజ్యోతికి దరఖాస్తులు చేసుకోవాలని ఈ సందర్భంగా వారు సూచించారు.

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయకుంటే ఆందోళనలే

నవతెలంగాణ-ఏర్గట్ల

షరతులు లేకుండా రైతు రుణమాఫీ చేయకుంటే ఆందోళనలు చేస్తామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు రుణమాఫీ అంశంపై సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం, మాజీ ఎంపీపీ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ... రైతులకు ఎలాంటి షరతులు లేకుండా 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులను మోసం చేస్తూ... డిసెంబర్ 9 అని ఒకసారి ఆగస్టు 15 అని ఒకసారి దేవుళ్ళపై ప్రమాణం చేసిరైతులను అవమానపరచడం ఆయనకు తగదని అన్నారు. మండలంలో రుణమాఫీకి అర్హులైన రైతులు 4264 మంది ఉన్నారని, అందులో ఈ రోజు వరకు 997 మంది రైతులకు మాత్రమే రుణమాఫీ జరిగిందని అన్నారు. రైతులందరికీ రుణమాఫీ చేయకుంటే రైతులకు అండగా నిలిచి పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆనాటి కట్టడాలు చరిత్రకు ఆధారాలు

- రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం.యాదగిరి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పూర్వం అల్లకొండలో నిర్మించిన ఇంజనీరింగ్ విధానం గొప్పదని తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ యం.యాదగిరి అన్నారు. బుధవారం తెలంగాణ యూనివర్సిటీ లోని రిజిస్ట్రార్ కార్యాలయంలో బాల్కొండ‌ప చెందిన బి.ఆర్. నర్సింగ్ రావు " అల్ల కొండ ఊరు ఉద్భవం - ఐదు ఆలయాలకు ప్రసిద్ధి " అనే చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. దేశంలోని పురాతనమైన కట్టడాలు మరమత్తులు చేయ కుండా వదిలి వేస్తే ఆనవాళ్లు లేకుండా పోయే ప్రమాదం ఉందని అన్నారు. రాజుల కాలంలో నిర్మిత మైన కట్టడాలు శిథిలావస్థలో ఉన్నాయనీ, భారత దేశంలోని పూర్వ చరిత్ర గల కట్టడాల రక్షణ, పున: నిర్మాణాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పూర్వ కట్టడాలు భావి తరాలకు గుర్తుండి పోయే విధంగా వెలుగు లోకి తెచ్చిన పుస్తక రచయిత నర్సింగ్ రావు ను రిజిస్ట్రార్ అభినందించారు. ఈ సందర్భంగా పుస్తక రచయిత మాట్లాడుతూ తెలంగాణ యూనివర్సిటీ ద్వారా తాను రాసిన పుస్తకానికి గుర్తింపు ఇవ్వాలని రిజిస్ట్రార్‌ను కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకొని బాల్కొండ ఖిల్లాని పర్యాటక కేంద్రంగా గుర్తించాలని వారు కోరారు.

జడ్జికి అభినందలు తెలిపిన లీగల్ డిఫెన్స్ కౌన్సిల్స్


మొక్కను అందజేస్తున్న లీగల్ డిఫెన్స్ సభ్యులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్‌గా బాధ్యతలు స్వీకరించిన వడ్డి హరి కుమార్‌ను కలిసి జిల్లా న్యాయసేవ అధికార సంస్థ లా ఆఫీసర్స్ బుధవారం అభినందనలు తెలియజేశారు. నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ ,చీఫ్ డిఫెన్స్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ రాజ్ కుమార్ సుబేదార్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉదయ కృష్ణ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ ప్రమోద్, శుభం జూనియర్ సివిల్ జడ్జి హరి కుమార్‌ను జిల్లా కోర్టు ప్రాంగణంలోని ఆయన ఛాంబర్‌లో కలిసి పూల మొక్క ను అందజేశారు.

రైతుల దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని రైతు రుణమాఫి రాణి రైతుల నుంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి బుధవారం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా రైతుల బ్యాంక్ ఖాతాలో ఓ పేరు, ఆధార్ లో ఓ పేరు ఉండటం, రేషన్ కార్డులో పేరు లేకపోవడం, ఒకే రేషన్ కార్డులో కుటుంబంలో ఇద్దరు రుణ మాఫీకి అర్హులైనప్పటికీ మాఫీ కాని వారి దరఖాస్తులను రైతు వేదికల్లో స్వీకరిస్తున్నారు. 2014 నుంచి ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డులు జారీ చేయలేదని, రేషన్ కార్డులో తప్పుగా ఉన్న పేర్లను సరి చేయలేదని, రేషన్ కార్డులో ఒక్కపేరు, ఆధార్ లో మరో పేరు కూడా రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వం వెంటనే రుణమాఫి చేయాలని రైతులు కోరుతున్నారు.


దరఖాస్తులు స్వీంకరిస్తున్న అధికారులు

మందులు అందుబాటులో ఉన్నాయా?

- ఏరియా ఆసుపత్రి తనిఖీ చేసిన డిఎంహెచ్‌వో రాజశ్రీ


వార్డులను పరిశీలిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌వో

నవతెలంగాణ-ఆర్మూర్

డిఎంహెచ్ఓ రాజశ్రీ బుధవారం పట్టణంలోని ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని వార్డులను, పరిసరాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు గురించి, మందులు అందుబాటులో ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. సిబ్బందికి పలు అంశాలపై సలహాలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య అధికారులు, సిబ్బంది ఉన్నారు.

కుక్క కాటు, పాము కటుకు మందులు..

పాము కాటు, కుక్కకాట్లకు మందులు జిల్లాలోని అన్ని పీహెచ్సి సిహెచ్సి లలో అందుబాటులో ఉన్నాయని డిఎంహెచ్ఓ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు.

ఆసుపత్రిలో నాణ్యమైన వైద్యసేవలు అందించాలి :పీవోడబ్ల్యు

నవతెలంగాణ-బోధన్

జిల్లా ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం సకల సౌకర్యాలు కల్పించి నాణ్యమైన వైద్యసేవలు అందించాలని కోరుతూ ఆధ్వర్యంలో. బుధవారం జిల్లా ఆస్పత్రి ముందు ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేసి, సూపరింటెండెంట్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రగతిశీల మహిళా సంఘం బోధన్ పట్టణ అధ్యక్షురాలు నాగమణి మాట్లాడుతూ.. కోట్లాది రూపాయలతో ఆసుపత్రులను నిర్మించి అందులో సౌకర్యాలు లేవని అన్నారు. దీంతో పేదలకు సరియైన వైద్యసేవలు అందడం లేదని అన్నారు. వివిధ రకాల పేషెంట్లకు ఒకే రకమైన మందులను ఇస్తూ నామమాత్రపు వైద్య సేవలు చేస్తున్నారని ఆరోపించారు. రోగ నిర్ధారణకు టెస్టులకు బయటకే పంపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలోనైనా పేదప్రజలకు సరియైన వైద్య సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు బీపాషా బేగం, మహిళా సంఘం పట్టణ నాయకులు యాదమ్మ, సాయమ్మ, పోచవ్వ అరుణ, కవిత, గంగామణి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో అనంత్‌రావు

అమ్మ పేరు మీద మొక్క నాటుదాం

- ఎంపిడిఓ అనంత్‌రావు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రతి ఒక్కరూ తమ అమ్మ పేరున ఒక చెట్టు- నాటుదాం అనే నినాదంతో గురువారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు అన్నారు. బుధవారం ఇందల్‌వాయి మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం 75వ మన మహెూత్సవంలో భాగంగా ఇంటి ముందర మొక్కలను నాటి పర్యవరణ పరిరక్షణకు పాటు పడాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆయా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కలను పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. పెండ్లి, పుట్టినరోజు సందర్భాలను బట్టి మొక్క నాటాలని ప్రజలకు సూచించారు. సమవేశంలో ఎంపిఓ రాజ్ కాంత్ రావు,ఎపిఓ ఒడ్డెం పోశెట్టి, గ్రామపంచాయతీ కార్యదర్శులు తిరునగరి శ్రీధర్, సింగోటం,నగేష్, భరత్, వెంకటేష్, సువార్త ,యశ్వంత్, లతా, అనూష, రజని, ఉపాధి హామీ ఇంజనీరింగ్ కన్సల్టెంట్, టేక్నికల్ అసిస్టెంట్లు,ఫిల్డ్ అసిస్టెంట్లు కార్యదర్శులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించని వాహనాలు సీజ్

- వాహనపత్రాలు వెంట ఉంచుకోవాలి : ఆర్టీఏ అధికారులు

నవతెలంగాణ-ఏర్గట్ల

నిబంధనలను పాటించని వాహనదారులపై ఆర్టీఏ అధికారులు బుధవారం కొరడా ఝుళిపించారు. మండలకేంద్రంలో పలు వాహనాలను ఆపి నెంబర్ ప్లేట్, హెల్మెట్, ట్రిపుల్ రైడింగ్, సరియైన వాహన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి, జరిమానా విధించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ట్రాఫిక్ సిఐ రమేష్, ఆర్మూర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వివేకానంద రెడ్డి మాట్లాడుతూ... వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు నియమ, నిబంధనలు పాటించాలని, వారితో పాటు సరియైన వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని అన్నారు. లేకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై బి.రాము, కానిస్టేబుళ్ళు శ్రీధర్, తిరుమలేష్ పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న పోలీసులు

ఆస్తికోసం తండ్రిపై కుమారుడి దాడి

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలో ఓ తండ్రిపై కుమారుడు దాడి చేసిన ఘటన బుధవారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన ధ్యాకం భూమయ్య, భార్య లక్ష్మిల కుమారుడు ధ్యాకం శ్రీనివాస్ పది సంవత్సరాలు నుంచి భూమి ఆస్తి విషయంలో తండ్రి కుమారుల మధ్య వి భేదాలు ఏర్పడ్డాయి. కుమారుడు శ్రీనివాస్ పలుమార్లు తండ్రి పై దాడి చేయగా బుధవారం బోరు పొలం మోటార్ వేసే విషయంలో గొడవపడి తండ్రిపై దాడి చేసినట్లు ధ్యాకం భూమయ్య లిఖితపూర్వకంగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు దీంతోపాటు రాఖీ పౌర్ణమి సందర్భంగా తన చిన్న కూతురు సుజాత వచ్చిందని చిన్న కూతురిపై సైతం చేయి చేసుకున్నాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు గతంలో భూమి విషయంలో గొడవ జరిగినప్పటికీ గ్రామంలో గల పెద్దల సమక్షంలో ఒక ఎకరం భూమిని తన కుమారుడు శ్రీనివాస్‌పైన చేయించానని అయినా మిగతా రెండు ఎకరాల పొలం కూడా తన పేరు మీద చేయించాలని గొడవ పడుతున్నాడని వాపోయాడు. తన మొబైల్ ఫోన్ పగలగొట్టి స్కూటీ సైతం రాడుతో కొట్టాడని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తన కుమారుడిపై పోలీసులు చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.


వివరాలు వెల్లడిస్తున్న భూమయ్య

జిజిహెచ్‌లో రక్షా బంధన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ఆధ్యాత్మిక వేత్తలు బ్రహ్మకుమారీలు అయినా సునీత బెహన్ జి, శ్రీనివాస్ వారి బృందం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నిజామాబాద్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమ రాజ్‌కి ఆసుపత్రి సిబ్బందికి రక్షా బంధన్ పురస్కరించుకొని బుధవారం రాఖీలను కట్టి శుభ వచనాలను పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైద్య రంగంలో పనిచేస్తున్న సిబ్బంది సేవలు విలువ కట్టలేనివని కొనియాడారు. అంతేకాకుండా ఒక పక్క ఎన్నో రకాల సమస్యలను ఎదుర్కొంటున్న మరోపక్క విధులను పక్షపాత ధోరణి లేకుండా సక్రమంగా నిర్వహిస్తున్న వారందరికీ అభినందనలు తెలియజేశారు. ఆసుపత్రిలో ధర్నా చేస్తున్న జూడాలకు సంఘీభావం తెలియజేస్తూ ప్రేరణను కలిగించే విధంగా ఉపన్యాసించారు.

సీనియర్ సిటిజన్స్‌కు సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని సుమారు 13 మంది సీనియర్ సిటిజన్ ఫోరం సభ్యులను బుధవారం జి జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిజి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన గుజరాతి ఫోరమ్ అధ్యక్షులు దొండి నారాయణ్ వర్మ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి సీనియర్ సిటీజన్ పాత్ర చాలా పెద్ద ఎత్తున ఉంటుందని అన్నారు. ఫౌండషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడుతూ అంతర్జాతీయ సీనియర్ సిటీజన్ దినోత్సవం యూఎస్‌లో 1988లో ఆగస్టు 21 నాడు అమెరికా అధ్యక్షులు రోనాల్డ్ రిగాన్ అధికారికంగా ప్రకటించడం జరిగిందని అన్నారు. సీనియర్ సిటిజన్ హక్కుల న్యాయవాది మాజీ అమెరికా అధ్యక్షులు బెంజిమన్ హరిసన్ జయంతి పురస్కరించుకొని ప్రపంచవ్యాప్తంగా ఆగస్టు 21న ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటారని తెలిపారు. సన్మానం పొందిన వారిలో ఫోరం అధ్యక్షులు దొండి నారాయణ వర్మ, కార్యదర్శి సి.హెచ్. గంగాధర్, కోశాధికారి సాయన్న, విశ్రాంత ఉద్యోగ సంఘ గౌరవ అధ్యక్షులు రామ్ రెడ్డి, కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, మల్లారెడ్డి, ముత్యన్న, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, అల్జాపూర్ గంగా మోహన్, ఒడ్డెన్న, లక్ష్మారెడ్డి, సుదర్శన్, ఈనాడు నర్సయ్య, జిందం నరహరి,నర్సింలూ, రోటరీ క్లబ్ ఆఫ్ ఆదర్శ్ మాజీ అధ్యక్షులు డిజే దయానంద్, ఫౌండషన్ ప్రతినిధులు బేల్దారి శ్రీనివాస్, జెస్సు ఆనంద్, కాశీనాథ్, సునీల్, బొచ్కర్ వేణు తదితరులు పాల్గొన్నారు.

పేకాట స్థావరం పై దాడి

నవతెలంగాణ-సిరికొండ

మండలంలోని న్యావనంది గ్రామంలో పేకాట స్థావరంపై దాడి చేసి 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎఐ రామ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారంతో మేరకు పోలీస్ సిబ్బంది తో మఫ్టీలో వెళ్లి న్యావనంది గ్రామ పొలిమేరలో బెట్టింగ్ డబ్బులతో పేకాట ఆడుతున్న 11 మందిని పట్టుకున్నారు. రూ.31,500నగుదు, 11 మొబైల్ ఫోన్లు, 8 బైక్‌లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

ఆలె నరేంద్ర జయంతి వేడుకలు

నవతెలంగాణ -ఆర్మూర్

పద్మశాలి ముద్దుబిడ్డ ఆలే నరేంద్ర జయంతిని పద్మశాలి సంక్షేమ సేవ సమితి ఆధ్వర్యంలో బుధవారం కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద నిర్వహించారు. ఈ సందర్భగా సేవ సమితి అధ్యక్షులు మ్యాక మోహన్ దాస్, అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి సునీల్ మాట్లాడుతూ ఆలే నరేంద్ర రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ క్రియాశీలక కార్యకర్తగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించి హైదరాబాద్ నగరం లో హిందువులకు రక్షణగా నిలబడి టైగర్‌గా పిలువబడ్డాడని అన్నారు. హిమాయత్ నగర్ నియోజకవర్గంలో నుండి మూడు సార్లు ఎమ్మెల్యే గా ఎన్నికయారని, ఆ తరువాత ఖైరతాబాద్, హైదరాబాద్ పార్లమెంట్‌కు పోటీచేసి కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓటమి చెందారని తెలిపారు. 1999 లో కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి మొదటిసారిగా పార్లమెంట్‌లో అడుగుపెట్టారని అన్నారు. ఆ తరువాత ప్రత్యేక తెలంగాణ వాదంతో తెలంగాణ రాష్ట్ర సమితి తరపున మెదక్ పార్లమెంటు సభ్యుడు గా పోటీచేసి గెలుపొంది కేంద్ర మంత్రి వర్గంలో గ్రామీణ అభివృద్ధి మంత్రిగా పదవి పొందారన్నారు. మళ్ళీ 2009 లో రాజ్య సభ సభ్యుడిగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సంక్షేమ సేవ సమితి ప్రధాన కార్యదర్శి కొక్కుల రమాకాంత్, మోర్తాడ్ మండల పద్మశాలి అధ్యక్షులు చిలివేరీ రవి , తర్ప అధ్యక్షులు నూకల నారాయణ, రుద్ర రాజేశ్వర్, సైబా సుధాకర్ , సు రుకుట్ల బుమేశ్వర్,అందే నాగేశ్వర్,రాక్షీ రమేష్, గుడ్ల చిన్న లింగం ,దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.


నివాళ్లు అర్పిస్తున్న పద్మశాలి సభ్యులు

మూడవ టౌన్ ఎస్సైగా మహేష్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-కంఠేశ్వర్

మూడవ టౌన్ ఎస్సైగా మహేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై మహేష్ మాట్లాడుతూ.. పండుగలు అందరం కలిసి మెలిసి జరుపుకోవాలని ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని కోరారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలను నడిపితే ప్రమాదం జరుగుతే తలకు దెబ్బ తగిలి ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురవుతాయని కాబట్టి వాహనదారులు ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మేరకు హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలతో పాటు శాఖాపరంగా చర్యలు ఉంటాయన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాలని డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడితే భారీగా జరిమానా ఉంటుందని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది ఎస్ఐకి స్వాగతం పలికారు.



ఉభయ సభలో చట్టబద్ధత కల్పించాలి

మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల రాజ్ దశరథ్

నవతెలంగాణ-ముప్కాల్

ఉభయ సభలో చట్టబద్ధత కల్పించాలని మోచి సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల రాజ్ దశరథ్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం మోచి సంఘం ఆధ్వర్యంలో ఏబీసీడీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు బందుకు పిలుపుకు ఇవ్వడంతో ఏబీసీడీ వర్గీకరణకు అనుకూలంగా మోచి సంఘం రాష్ట్ర పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రాచర్ల రాజ్ దశరథ్ పాల్గొని ప్రసంగించారు. భారతదేశంలో అతి కీలకమైన న్యాయ వ్యవస్థ తీసుకున్న వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతిస్తూ దానికి ఉభయ సభలలో చట్టబద్ధత కల్పించాలని కోరారు. ఈ వర్గీకరణను సాధించడానికి ఉద్యమాన్ని చివరి దశ వరకు సాగించి గమ్యం చేరుకున్న మందకృష్ణ మాదిగ, మేడి పాపన్నకు, యావత్ జాతికి కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణకు చట్టబద్ధత కల్పించేంతవరకు ఎస్సీ ఉప కులాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ముప్కాల్ మొచి కుల సంఘ అధ్యక్షులు కిరణ్ కుమార్, కుల పెద్దలు ఓటర్కార్ గంగారాం, రాజన్న, సాయిలు, పోశెట్టి, దిలీప్, రాజు సందీప్, రాజేశ్వర్, రవి, ఎమ్మార్పీఎస్ నాయకులు టి. సాయన్న, గద్దల గంగారాం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నాయకులు

నాయకులను విమర్శించడం సరికాదు

నవతెలంగాణ-ఆర్మూర్

కాంగ్రెస్ నాయకులు మారచంద్ర మోహన్ బీజేపీ నాయకులను విమర్శించడం సరికాదని, తప్పుడు మాటలు మాట్లాడితే రైతులు, బీజేపీ నాయకులు మిమ్మల్ని గ్రామాల్లో తిరగనివ్వరని, మీ హామీలు మోసపూరితమని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు నూతుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం బిజెపి నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం ఎకరానికి 16వేల నుండి 18 వేల వరకు యూరియా, డి ఏ పి ద్వారా సబ్సిడీ ఇస్తుందని అన్నారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డును పార్లమెంటు సభ్యులు అరవింద్ తెచ్చారని తెలిపారు, ఆగస్టు 24న రైతు సమావేశానికి బీజేపీ పూర్తి మద్దతు ఇస్తుందని అన్నారు. జిల్లా అధికార ప్రతినిధి కలిగోట గంగాధర్ మాట్లాడుతూ.....కాంగ్రెస్ నాయకులు మారచంద్ర మోహన్‌కు బీజేపీ ని విమర్శించే నైతిక హక్కు లేదని, అసెంబ్లీ ఎన్నికల్లో మాట ఇచ్చిన ప్రకారం, ముఖ్య మంత్రిగా ఎన్నికైనా తరువాత దేవుళ్లపై ఒట్టు పెట్టి మాట తప్పారని, రైతు ఐక్య కార్యచరణ కమిటీ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మద్దతు ఇవ్వడం వల్ల కాంగ్రెస్ నాయకుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణ మాఫీ విషయంలో ఆర్భాటం ఎక్కువ అమలుకు తక్కువగా ఉందని అన్నారు. బీజేపీ పట్టణ అధ్యక్షులు ద్యాగ ఉదయ్ మాట్లాడుతూ ..కాంగ్రెస్ నాయకులు బీజేపీని అనవసరంగా విమర్శిస్తే ఊరుకునేది లేదని, రైతు రుణ మాఫీ విషయం లో ఇచ్చిన హామీని నెరవేర్చండి అంటే తప్పు ఎలా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి జెస్సు అనిల్, ప్రధాన కార్యదర్శి పోల్కం వేణు, నాయకులు జక్కం పోశెట్టి, రంగన్న, పాన్ శ్రీనివాస్, ఆరె రాజేశ్వర్, గుమ్ముల ఒడెన్న,లింగం, తోట నారాయణ పాల్గొన్నారు.



అన్న బాహుసాటే మార్గదర్శకాలు పాటించాలి

- జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు



నవతెలంగాణ-మద్నూర్

అన్నా బాహుసాటే ఆశయాలు నెరవేరాలంటే ఆయన ఆలోచనలు మార్గదర్శకాలు ప్రతి ఒక్కరూ పాటించాలని జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు ప్రజలను కోరారు. బుధవారం మండలంలోని తడి ఇప్పర్గా, దన్నూర్, గ్రామాల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్న బహుసాటే ఒక మహనీయుడని ఆయన మన జాతి కోసం ఎంతో సేవ చేశారని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో ఆయా గ్రామాల అన్న బహుసాటే ఉత్సవ కమిటీల నాయకులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ధరాస్ సాయిలు, హనుమాన్లు, స్వామి రమేష్, పట్నల్వార్, కొండ గంగాధర్, ప్రజ్ఞకుమార్ సచిన్ బాలు, యాదవ్ హనుమంతు, యాదవ్ సంజు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి

నవతెలంగాణ-నిజాంసాగర్

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని మండల స్పెషల్ ఆఫీసర్ జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాల, సోషల్ వెల్ఫేర్ హాస్టల్, ఆదర్శ పాఠశాల బాలికల వసతి గృహం, కేజీవిబి బాలికల పాఠశాల, వెనుకబడిన తరగతుల వసతి గృహంను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, విద్యార్థులకు తగిన సౌకర్యాలను కల్పించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న స్పెషల్ ఆఫీసర్

ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-బిచ్కుంద

మండల కేంద్రంలో గత సంవత్సరం నుంచి రోడ్డు విస్తరణ పనులు మొదలు కాకపోవడంతో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మండల కేంద్రంలోని ప్రజలకు ఉపశమనం లభించింది. బుధవారం కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జునప్పా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించగా అధికారుల సమక్షంలో కాంట్రాక్టర్ ఇరువైపులా మురికి కాలువల నిర్మాణం కొరకు జెసిబితో తవ్వకాలు ప్రారంభించారు. కార్యక్రమంలో పిసిసి డెలికేట్ విట్టల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కమల్ కిషోర్ బట్టడ్, మాజీ ఎంపిటిసి సురేష్, రామ్ మందిర్ చైర్మన్ హాజీ బాల్రాజ్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

ఈ సారైనా రోడ్డు విస్తరణ, సెంట్రల్ లైటింగ్ పనులు త్వరగా పూర్తయ్యేనా..


గత సంవత్సరం 12 కోట్ల నిధులతో రోడ్డు విస్తీర్ణం పనులకు టెండర్ కాగా ఫిబ్రవరి 15, 2023 అప్పటి ప్రజాప్రతినిధులు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ ప్రధాన రహదారిని నాలుగు వరసల రోడ్డు నిర్మాణం కోసం ఆర్అండ్‌బి అధికారులతో కలిసి రోడ్డు మధ్యలో నుంచి ఇరువైపులా 48 ఫీట్ల చొప్పున హద్దులు నిర్ణయించి చింతలగల్లి గుర్రపు బొమ్మ నుంచి అంబేద్కర్ చౌరస్తా ఆవతలి కల్వర్టు వరకు మార్క్ చేశారు. హడావుడిగా పనులు మొదలుపెట్టిన కాంట్రాక్టర్ నాలుగు వరుసలలో రోడ్డు విస్తీర్ణానికి రెండు పక్కల దుకాణ సముదాయాలను, రోడ్డును తోవ్వేసి వదిలి పెట్టారు. పనులు చేపట్టకుండా కాలయాపన చేస్తుండడంతో వాహనదారులు, ప్రజలు మండల కేంద్రంలోని రహదారిపై వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులు పడుతూ అవస్థలు పడ్డారు. టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు చేపట్టకపోవడంతో టెండర్ రద్దుచేసి రీటెండర్ నిర్వహించారు. రోడ్డు విస్తీర్ణం సెంట్రల్ లైటింగ్ పనులకు రీటెండర్ నిర్వహించడంతో ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు 11 మార్చ్ 2024 నాడు భూమి పూజ చేసి సెంట్రల్ లైటింగ్ రోడ్డు విస్తీర్ణం డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించారు. రెండోసారి టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పనులు మొదలు పెట్టకపోవడంతో స్థానిక ప్రజలు పనులు మొదలు పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు, ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. ముచ్చటగా మూడోసారి ప్రారంభించిన పనులు ఈసారైనా పూర్తిస్థాయిలో పనులు త్వరగా పూర్తి చేస్తారని మండలంలోని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



భూమిపూజ చేస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మల్లికార్జునప్ప

నేటి ధర్నాను విజయవంతం చేయండి

- మాజీ జెడ్పీటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డి



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున రైతులు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని మాజీ జెడ్పీటిసి సభ్యుడు మనోహర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారమిక్కడ రెండు లక్షల రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని ఆయన ఆరోపించారు. రైతులు పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

మాజీ వైస్ ఎంపీపీ పరామర్శ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల మాజీ వైస్ ఎంపీపీ మధుకర్ తల్లి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పీటిసి మనోహర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని మధుకర్‌ను బుధవారం పరామర్శించారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సంజీవులు, దేవి సింగ్, దివిటీ కిష్టయ్య ఉన్నారు.

రైతు ధర్నాను విజయవంతం చేయండి

- బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలులో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు రూ.2లక్షలు రుణమాఫీ చేయకపోవడంపై నేడు ఉదయం 10 గంటలకు మాజీ ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాకు రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సలావత్ బుచ్చిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

జీరో బిల్లు రాకుంటే దరఖాస్తుకు మరో అవకాశం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న ఇప్పటికీ ఆన్‌లైన్‌లో గృహజ్యోతి నాట్ అప్లైడ్ అని వచ్చినవాళ్ల సమస్యను పరిష్కరించడానికి మరోసారి జీరో బిల్ గురించి ఆప్షన్ వచ్చిందని విద్యుత్ శాఖ ఏఈ సత్యనారాయణ గౌడ్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఏదైనా సాంకేతిక లోపంతో ఎవరైనా జీరో బిల్లు రానివారు ఉన్నట్లయితే ఎల్లారెడ్డి ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయంలో గాని జీరో బిల్లు సాంకేతిక సమస్య పరిష్కారం కోసం రేషన్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు రసీదు, ఫోన్ నెంబర్, కరెంట్ బిల్లు జిరాక్స్‌లతో మరోసారి దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బోధన్ రూరల్ ఎస్‌హెచ్‌ఓగా మచ్చేందర్ రెడ్డి

నవతెలంగాణ-బోధన్

బోధన్ రూరల్ ఎస్‌హెచ్‌ఓగా మచ్చేందర్‌రెడ్డిని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. గత వారం క్రితం జరిగిన ఎస్సైల బదీలలో భాగంగా రాజశేఖర్ బోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓగా బదిలీపై వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వారం రోజుల వ్యవధిలోనే మళ్ళీ ఎస్సైల బదిలీలు చేపట్టిన అధికారులు బోధన్ రూరల్ ఎస్‌హెచ్‌ఓగా మచ్చేందర్ రెడ్డి నియమించారు. వారం రోజుల క్రితమే బోధన్ టౌన్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన మచ్చేందర్ రెడ్డి బుధవారం ఎస్.హెచ్.ఓగా బాధ్యతలు చేపట్టారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడికి పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మహమ్మద్ నహీం గత కొద్ది రోజుల నుంచి అనారోగ్యంతో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను మాజీ జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. త్వరగా కోలుకొని ప్రజాసేవలో కొనసాగాలని కోరారు.

మానవత్వం చాటుకున్న బీఎస్పీ నాయకుడు

నవతెలంగాణ-బోధన్

ఎడపల్లి మండలం సమీపంలోని దూపల్లి గేట్ వద్ద బుధవారం నాగన్‌పల్లి గ్రామానికి చెందిన తాపీమేస్త్రీ మారుతి, సరస్వతి అనే దంపతులు బోధన్ నుంచి నిజామాబాద్‌కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలతో రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో బోధన్ నుంచి నిజామాబాద్ వెళ్తున్న బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పాండు ప్రమాద స్థలం వద్ద క్షతగాత్రులు పడి ఉండడంతో వారిని ఆటోలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి నాణ్యమైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. దంపతులు ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారని ఆయన తెలిపారు.

కరాటే, కుంగ్‌ఫూ పోటీలో స్వర్ణ పతకాలు

- బాన్సువాడ సన్‌షైన్ విద్యార్థుల ప్రతిభ
- విజేతలను అభినందించిన ప్రముఖులు

నవతెలంగాణ-బాన్సువాడ(నసురుల్లాబాద్)

ఈనెల 18న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ ఇండూర్ స్టేడియంలో నిర్వహించిన 35వ కరాటే, కుంపు జాతీయ స్థాయి పోటీల్లో బాన్సువాడ పట్టణానికి చెందిన సన్‌షైన్ పాఠశాలకు చెందిన 36 మంది విద్యార్థులు పాల్గొనగా 36 మందికి స్వర్ణ, రజిత పతకాలు వచ్చినట్లు ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. గురువారం బాన్సువాడ పట్టణంలోని పాఠశాలలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బాన్సువాడ పట్టణంలోని సన్‌షైన్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు కరాటే, కుంపు పోటీల్లో గోల్డ్ మెడల్, సిల్వర్ మెడల్, రజతం మొత్తం 36 పథకాలు సాధించినట్లు తెలిపారు. ఇందులో 17 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్, 8 మంది విద్యార్థులు సిల్వర్ మెడల్, 11 మంది విద్యార్థులు రజతం మెడల్ సాధించడం జరిగిందన్నారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన 4వ తరగతి విద్యార్థి షేక్ అరబ్ రెండు గోల్డ్ మెడల్ కుంపు, కథలో సాధించినట్లు తెలిపారు. విద్యార్థులు పథకాలు సాధించడంలో కరాటే మాస్టర్ హరి ప్రసాద్ క్రమశిక్షణతో పాటు కఠోర శిక్షణ కారణమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, యాజమాన్యం, విద్యార్థులను అభినందించారు.

ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ నిరసన



మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీల ఎబిసిడి వర్గీకరణను తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బహుజన వర్గాలకు రాజ్యాధికారం రాకుండా చేయడానికి బిజెపి ప్రభుత్వం విభజించు పాలించు అనే సిద్ధాంతాన్ని అమలుపరచడానికి కుట్రపూరితంగా వర్గీకరణ చేస్తుందని ఆరోపించారు. అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉన్న మాల మాదిగలు విభజించబడితే ఐక్యత లోపిస్తుందని, వర్గీకరణ వలన ఒరిగేది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో కృష్ణ, సాయిలు, దత్తు, ప్రభు, గంగాధర్, సంజీవులు, సాయిబాబా, వెంకట్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-దోమకొండ

ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యంపేట్ సింగిల్ విండో ఛైర్మెన్ కొడిప్యాక తిరుపతి గౌడ్, భిక్నూర్ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ కుంచాల శేఖర్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద సంఖ్యలో రైతన్నలు కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ప్రయోజనం పొందకపోవటంతో ఆందోళన చేస్తున్నారని, ఒకవైపు రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి రెండు లక్షల వరకు అందరికీ రుణమాఫీ అయ్యిందని చెబుతుంటే, రాష్ట్ర మంత్రులు మాత్రం ఇంకా రుణమాఫీ పూర్తికాలేదని కార్యక్రమం పక్రియ కొనసాగుతుందని చెబుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ప్రతి రైతుకి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీని వెంటనే చేయాలని ఈ మేరకు స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోరెడ్డి కిషన్‌రెడ్డి, ఉపసర్పంచ్ గజవాడ శ్రీకాంత్, మండల యూత్ అధ్యక్షులు పాలకుర్తి శేఖర్, మండల ప్రధాన కార్యదర్శి బొమ్మెర శ్రీనివాస్, మండల ప్రచార కార్యదర్శి బుర్రి రవి కుమార్, మాజీ సర్పంచ్ సలీమ్, సీనియర్ నాయకులు కానుగంటి నాగరాజు, చెన్నుగారి నర్సింలు, కుంచాల సత్యం, బొబ్బసాని శంకర్, సలీం, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ బూత్ లెవెల్ ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల నమోదుపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. బిఎల్వోలు ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల పేర్లు ఓటర్ జాబితాలో ఉన్నాయో లేదో నిర్ధారణ చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితాలో ప్రముఖులు ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, మాజీ జెడ్పీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్సీ పేర్లు ఉండే విధంగా చూడవలసిన బాధ్యత రాజకీయ పార్టీల ప్రతినిధులదన్నారు. 2025 జనవరి 1 నాటికి 18 ఏళ్ల నిండిన యువతి, యువకులు ఓటర్‌గా నమోదు చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు చూడాలని కోరారు. యువతి, యువకులు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు ఇందిరా ప్రియదర్శిని, అనిల్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రభాకర్ రెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, కాసిం, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్, మదన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్

చేపల పెంపకానికి ముందుకు రావాలి

నవతెలంగాణ-మద్నూర్

రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం చేపల పెంపకానికి అందించే సబ్సిడీలను సద్విని యోగం పరుచుకొని అభివృద్ధి చెందాలని అధికారులు దళితులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో చేపల పెంపకంపై దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంతో పాటు దళితులకు చేపల పెంపకంపై అవగాహన కల్పించారు. ఒక యూనిట్ 4:30 లక్షలు ఉంటుందని వీటిలో రూ.2లక్షల 75 వేలు సబ్సిడీ పోను మిగిలిన రూ.1,75 వేలు చెల్లించవలసి ఉంటుందని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఈ అవకాశాన్ని కల్పిస్తుందని దీనిని దళితులు ముందుకు వచ్చి సద్వినియోగం పంచుకోవాలని అధికారులు కోరారు. కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ లీడ్ బ్యాంకు మేనేజర్, ఎంపీడీవో రాణి ఐకెపి డిపిఎం రమేష్, ఎస్డీసీసీ బ్యాంక్ మేనేజర్ సాయిలు, ఐకెపి ఎపిఎం మనోహర్, అధికారులు ఐకెపి సిబ్బంది పాల్గొన్నారు.

పనిప్రదేశంలో రక్షణ కమిటీ

సూచించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటనని దృష్టిలో ఉంచుకొని పని చేసే ప్రదేశాలలో లైంగిక వేధింపులు, న్యాయ చైతన్య సదస్సు కార్యక్రమం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి కామారెడ్డిలో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, చైర్మన్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కామారెడ్డి డాక్టర్, సిహెచ్, విఆర్ఆర్ వరప్రసాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ సింగ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కలకత్తాలో జరిగిన సంఘటనకు రెండు నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమాన్ని ప్రారంచించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. న్యాయ సేవాధికార సంస్థ పని తీరుని వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన ముందుగా రిపోర్ట్ చేయాలనీ కోరారు. పశ్చిమ బెంగాల్‌లో జరిగిన సంఘటనలో సుప్రీమ్ కోర్ట్ సుమోటోగా తీస్కొని టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. పనిచేసే ప్రదేశాలలో రక్షణ కమిటీ ఏర్పాటు చేయాలనీ ఆసుపత్రి సూపరింటెండెంట్‌కి సూచించారు. అలంటి కమిటీలకు చట్ట బద్దత ఉంటుందని అన్నారు. అలాగే వైద్యులు డైనింగ్ డిక్లరేషన్‌లో ఇతర విషయాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వైద్యులకు వర్తించే చట్టాలను వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్ జిల్లా ఆసుపత్రి కామారెడ్డి బన్సీలాల్, ఆర్ఎంఓ యాదగిరి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సూపరింటెండెంట్ చంద్రసేన్‌రెడ్డి, ఆఫీస్ అసిస్టెంట్ సాయి ప్రణీత్, వైద్యులు, నర్సులు, మెడికల్ ప్రొఫెసర్స్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

జాతీయ స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తులు చేసుకోవాలి

- ఆగస్టు 31 లోపు ప్రీ మెట్రిక్ స్కాలర్‌షిప్ దరఖాస్తు
- అక్టోబర్ 31 లోపు పోస్ట్ మెట్రిక్, టాప్ క్లాస్ స్కాలర్‌షిప్ దరఖాస్తుకు గడువు
- జిల్లా సంక్షేమ అధికారి బావయ్య



నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లాలోని అర్హులైన దివ్యాంగ విద్యార్థులు ఉన్నత విద్య కొరకు జాతీయ స్కాలర్‌షిప్ కోసం దరఖాస్తు సకాలంలో సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి బావయ్య బుధవారం ప్రకటనలో తెలిపారు. మహిలలు, పిల్లల, వికలాంగుల వయో వృద్దుల సంక్షేమ శాఖ క్రింద దివ్యాంగుల సాధికారత విభాగం ద్వారా జాతీయ స్కాలర్‌షిప్ పోర్టల్ నందు దివ్యాంగుల కోసం ఉన్నత విద్యకు మూడు రకాల స్కాలర్‌షిప్‌లు అందించడం జరుగుతుందని, 9వ తరగతి, 10వ తరగతి విద్యార్థులకు ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్, ఇంటర్ నుంచి పిజి వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్, గ్రాడ్యుయేషన్స్, పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిగ్రీ లేదా డిప్లమా కోసం టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ అందిస్తామని తెలిపారు.కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదువుతున్న దివ్యాంగ విద్యార్థిని, విద్యార్థులు 2024-25 విద్యా సంవత్సరానికి ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్, టాప్ క్లాస్ ఎడ్యుకేషన్ స్కాలర్‌షిప్ నూతన లేదా రెన్యువ ల్ దరఖాస్తులు www.scholorships. gov.in లేదా www.depwd.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.